సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 2 - ఆదివారం 8 జనవరి, 2017 సంపుటి : 2 సంచిక 15 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00





## నూతన ఏడాదిలో నాలుగు గ్రహణాలు

కొత్త సంవత్సరం(2017)లో నాలుగు గ్రహణాలు ఆకాశంలో కనువిందు చేయనున్నాయని ఖగోళ పరిశోధకులు పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలు ఈ గ్రహణాలను చూసి ఆనందించవచ్చని తెలిపారు. వీటిలో రెండు చంద్ర గ్రహణాలు కాగా మిగతా రెండు సూర్యగ్రహణాలని ఉజ్జయినిలోని జివాజీ పరిశోధనా సంస్థ పేర్కొంది. అయితే, ఇందులో రెండు గ్రహణాలు మాత్రమే భారతలో కనిపిస్తాయని వివరించింది. 2017 ఫిబ్రవరి 11న ఏర్పడే చంద్రగ్రహణాన్ని భారతీయులు చూడొచ్చని అయితే, అదే నెల 26న ఏర్పడే సూర్యగ్రహణాన్ని చూడలేమని జివాజీ ఇనిస్టిట్యూట్ సూపరింటిండెంట్ తెలిపారు. ఆపై ఆగస్టు 7న ఏర్పడే పాక్షిక చంద్రగ్రహణం భారత్‌లో కనిపిస్తుందని వివరించారు. ఆగస్టు 21న ఏర్పడే సంపూర్ణ సూర్యగ్రహణం భారత్‌లో కనిపించదని పేర్కొన్నారు.

– ఇండోర్

# కాపులకే పెదకాపు

# మా చంద్రబాబు




**రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం:** అన్నంరెడ్డి సుబ్బారావుతో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు, ఎ.పి. మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, గంగిరెడ్ల మేఘలాదేవి ముఖాముఖి

**ప్రశ్న : రాజధాని నిర్మాణం, రాష్ట్ర పునర్నిర్మాణం, పట్ల ప్రజల మనోభావాలు ఎలా ఉన్నాయి?**

**మేఘలాదేవి :** చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం తమకు ఏ బాధ... లోటు, సమస్య ఉండవని రాజధాని ప్రాంతం ప్రజలు, రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు. తెలుగు జాతి గర్వించ దగిన, వారసత్వ సంపదగా ఉన్న అమరావతిని రాష్ట్ర రాజధానిగా చేసి, రాష్ట్ర చరిత్ర తెలుగు ప్రజల ఖ్యాతి ఖండాతరాలలో అఖండంగా పరిఢవిల్లి ఉండే స్థాయిలో రాజధాని మహా నగరాన్ని నిర్మిస్తున్న సి.యం. చంద్రబాబు కీర్తి ఆచంద్రార్కం నిలిచి ఉంటుంది. శాలివాహనశక కర్త గౌతమి పుత్రశాతకర్ణి, లా చంద్రబాబు పేరు నవ్యాంధ్ర శకానికి దిక్సూచి అవుతుంది.

**ప్రశ్న : రాష్ట్ర విభజన, నవ్యాంధ్ర రాష్ట్రంగా ఏర్పడిన నాటికి.... నేటికి రాష్ట్ర పరిస్థితి...**

**మేఘలాదేవి :** సమన్యాయం లేకుండా నాటి యు.పి.ఏ. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఏక పక్షంగా విభజించి రాష్ట్రానికి, ప్రజలకు తీరని కష్టాన్ని, నష్టాన్ని కలిగించారు. 16 వేల కోట్లు రూపాయల పైగా ఆర్థిక లోటు, మిలియన్ యూనిట్లు విద్యుత్‌లోటుతో రాజధాని నగరం లేకుండా, విభజించి కట్టు బట్టలతో గెంటివేసారు ఆనాడు. గడచిన పదేళ్ల కాంగ్రెస్ పాలనలో మితిమీరిన అవినీతి, అక్రమ పాలన వల్ల ప్రభుత్వం, ప్రజల పరువు పోయింది. అభివృద్ధి అన్ని గ్రామంలోను కుంటుపడిపోయింది. చంద్రబాబు ముఖ్యమంత్రి పదవిని చేపట్టగానే ఈ సమస్యలన్నింటిని చక్కదిద్దటానికి, రాష్ట్ర రాజధాని నగరం నిర్మాణానికి చర్యలు చేపట్టారు. విశాఖ ప్రాంతంలో సంభవించిన హుద్ తుఫాను కష్టాన్ని, నష్టాన్ని కరవు కాటకాలను ఆయన ఎదుర్కొని ప్రజలను ఆదుకున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ మేరకు రైతులకు, వ్యవసాయ రుణమాఫీని,డ్వాక్రా సంఘాల మహిళలకు రుణమాఫీని అమలుపరిచారు. వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు సంక్షేమ పెన్షన్‌లు పెంచి వారిని ఊరడించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం త్వరతిగతిన అనుకున్న నిర్ధేశిత సమయంలో పూర్తిచేయటానికి చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణానదికి నదుల అనుసంధానం ద్వారా తీసుకువెళ్లిన ఘనత చంద్రబాబుదే.రాయల సీమ ప్రజలు పంటపొలాల దాహార్తిని తీర్చే బృహత్తర పథకం చేపట్టి ఆ ప్రాంతానికి చంద్రబాబు అపర భగీరథుడయ్యారు. రాష్ట్రం అంతటా 24 గంటలు రైతులకు నిరంత రాయితీగా విద్యుత్ సరఫరా, వ్యవసాయానికి నిరాటంకంగా 7 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా ఇస్తున్నారు. చౌకదుకాణాలు ద్వారా నిత్యావసర సరుకులతోపాటు రంజాన్ పండుగకు ముస్లింలకు, క్రిస్మస్‌కు క్రైస్తవులకు సంక్రాంతికి హిందువులకు ఉచితంగా కానుకలు పంపిణీ చేస్తున్నారు. ఎస్.సి.ఎల్.టి. ఉపప్రణాళికల ద్వారా ఆయా వర్గాల ప్రజల అభివృద్ధికి, వారి నివాస ప్రాంతాల అభివృద్ధికి సమృద్ధిగా నిధులు కేటాయిస్తున్నారు.

**ప్రశ్న : ప్రతిసారీ సమన్యాయం గురించి ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి కాపు కులస్తులకు దూరం అవుతున్నారన్న విమర్శల గురించి ఏమంటారు ?**

**మేఘలాదేవి :** చంద్రబాబు కాపు కులస్తులకు దూరం అవుతున్నారన్న విమర్శలు, ప్రచారంలో ఏ మాత్రం నిజంలేదు. పదేళ్లు అధికారంలో ఉండి కాపులకు ఏమీ చేయని, వారిని పట్టించుకోని పార్టీల నాయకులు, అధికారం కోసం అర్రులు చాస్తు అడ్డదారులు తొక్కే ప్రతిపక్షాల నాయకులు చేస్తున్న కుట్రపూరిత దుష్ప్రచారం మాత్రమే. ఇప్పుడు కాపుల కోసం పోరాటాలకు, ఉద్యమాలకు దిగుతున్న నాయకులందరూ ఒకప్పుడు అధికారంలో ఉండి మంత్రి పదవులు నిర్వహించిన వారే. అప్పుడు వారు కాపుల గురించి ఎందుకు పట్టించుకోలేదు. రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల అభివృద్ధికి, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, విద్య, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పటిష్టమైన కార్యాచరణ,ప్రణాళికలతో కృషి చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి కాంక్షించే కాపు కులస్తులందరూ చంద్రబాబుకు అండగా నిలిచి ఉన్నారు. అందరికీ సమన్యాయం, సమాన అవకాశాలు కలగచేయాలని, ఆర్థిక అసమానతలు రూపుమాపాలని ఆయన పాటుపడుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కాపులు బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాల వారికి ఆర్థిక స్వావలంబున కల్పించాలనే ధ్యేయంతో మెనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వారికి రిజర్వేషన్‌లు కల్పించటానికి మంజునాథ్ కమిషన్ ఏర్పాటు చేసారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేయికోట్లు రూపాయలు కేటాయించారు. ఆయా సామాజిక వర్గాల యువతీ యవకులకు ఉపాధి పథకాలకు రుణాలు ఇస్తున్నారు. కాపు మహిళలకు వృత్తి విద్యలలో శిక్షణ ఇవ్వటానికి శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసారు. కాపు విద్యార్థులకు విద్యా రుణాలు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. యు.పి.ఎస్.సి., ఎ.పి.పి.ఎస్.సి. వంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్ధులకు శిక్షణకు, ఫీజులు చెల్లిస్తున్నారు. ఇదే కాకుండా కాపు సంక్షేమ నిధిని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ప్రతి జిల్లా కేంద్రంలో కాపు భవనాలను ప్రభుత్వం నిర్మిస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే కాపుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు " కాపులకే పెదకాపు ... " గా నిలుస్తున్నారు. కాపు విద్యార్థులకు ఉపకార కేతనాలు, పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పించటం, అందుకు అవసరమయ్యే ఫీజును ప్రభుత్వమే చెల్లిస్తోంది. విదేశాల విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యకు వెళ్లి కాపు యువకులకు ఆర్థిక సాయం అందిస్తోంది. పేదింటి కాపు యువతీ, యువకులకు సామాజిక వివాహాలు కార్యక్రమం నిర్వహించటానికి చంద్రబాబు ప్రభుత్వం ఈ యేడాది నుంచి ప్రారంభించే యోచనలో ఉంది. వారిని పారిశ్రామికంగా అభివృద్ధి పరచటానికి కాపు యవకులు 'ఎం.ఎస్.ఎం. పేరుతో ముగ్గురు లేదా నలుగురు బృందంగా ఏర్పడి పరిశ్రమలు స్థాపించాలనుకుంటే వారికి ఒక్కొక్క


- మిగతా 2 లో..











## రాష్ట్రంలో రూ.634 కోట్లతో 3 మెగా ఫుడ్‌పార్క్‌లు

### అనుమతి పత్రాలు అందజేసిన సీఎం

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** రాష్ట్రంలో మూడు మెగా ఫుడ్ పార్క్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఇందుకు సంబంధించిన అను మతి పత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సంబంధిత కంపెనీల ప్రతినిధులకు అందచేశారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫుడ్‌పార్క్‌లను ఏర్పాటు చేసేందుకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 8 ఫుడ్‌పార్క్‌ల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలున్నాయని తెలిపారు. వీటిలో రూ. 634 కోట్ల వ్యయంతో రెండు మెగాఫుడ్ పార్కులు, ఒక ఇంటిగ్రేటెడ్ ఫడ్‌పార్క్‌కు ప్రభుత్వం అనుమతించిందన్నారు.ప్రకాశంజిల్లాలోని త్రిపురాంతకం మండలం గణపవరంలోని ఎస్‌హెచ్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 53.74 ఎకరాల్లో రూ.265 కోట్లతో మెగా ఫుడ్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ 2 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. , లభిస్తుందన్నారు. నెల్లూరుజిల్లా కోట మండలం కొత్తపట్నం గ్రామంలో నెక్కంటి మెగా ఫుడ్‌పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 52.22 ఎకరాల్లో రూ.224 కోట్ల వ్యయంతో మరొక మెగా ఫుడ్‌పార్క్ ఏర్పాటవుతోందన్నారు. ఇక్కడ కూడా 2 వేల మందికి ఉద్యోగావకాశాలుంటాయన్నారు. అలాగే విజయనగరంజిల్లా చీపురుపల్లి మండలం బీపీ వరకట్టు గ్రామంలో నార్త్ కోస్టల్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్క్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.125 కోట్లతో 37.89 ఎకరాల్లో ఫుడ్‌పార్క్ ఏర్పాటవుతోందన్నారు. దీని ద్వారా 1500 మందికి ఉపాధి కలుగుతుందన్నారు. త్వరలోనే మరో ఐదుఫుడ్ పార్కులను చిత్తూరు, అనంతపురం, శ్రీకాకుళం, కడప, విజయనగరం జిల్లాల్లో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్‌పార్కులు ప్రతినిధులు సీహెచ్ సురేష్ రాయుడు, వెంకట్, ఎస్‌వీ రామరాజుతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటరీ గిరిజా శంకర్,సీఈవో వైఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణికులకు ఫాగ్ అలర్ట్

**న్యూఢిల్లీ :** రైల్వే ప్రయాణికుల కోసం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ యాప్ 'రైల్‌యాత్రి' లో ఒక కొత్త ఫీచర్ అందుబాటుతోకి వచ్చింది. పొగమంచు కారణంగా ఆలస్యమయ్యే రైళ్ల రాకపోకల వివరాలను రైల్వే ప్రయాణికులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలనే ఉద్దేశంతో రైల్వే శాఖ రైల్‌యాత్రిలో 'ఫాగ్ అలర్ట్' ఫీచర్‌ను రూపొందించింది. పోర్టల్ తెలిపిన వివరాల ప్రకారం ప్రయాణికులు వెళ్లే రైల్వే మార్గంలో పొగమంచు వ్యాపించే అవకాశం, దాని తీవ్రత, రైళ్ల షెడ్యూల్‌పై దాని ప్రభావానికి సంబంధించిన వివరాలను 'ఫాగ్ అలర్ట్' ఫీచర్ ద్వారా ప్రయాణికులకు అందించనుంది.




## ముఖ్యమంత్రిపై మావోయిస్టుల కన్ను ?



**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కదలికలపై మావోయిస్టులు రెక్కీ నిర్వహించారని ఢిల్లీ పోసులు సమాచారం అందించారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన సమయాల్లో ఏపీ భవన్ పరిసరాల్లో మావోయిస్టులు రెక్కీ నిర్వహించినట్లు వారు గుర్తించామన్నారు. మావోయిస్టులు ఇప్పటివరకు ఆరుసార్లు రెక్కీ నిర్వహించినట్లు గుర్తించామని.. అయితే రెక్కీలో ఎంతమంది పాల్గొన్నారన్న దానిపై విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. మావోయిస్టులు మీడియా ప్రతినిధుల ముసుగులో చంద్రబాబుపై దాడికి పాల్పడే అవకాశాలు ఉన్నాయని ఢిల్లీ నిఘావర్గాలు పేర్కొన్నాయి. ఏపీ భవన్‌లో భద్రతా లోపాలు ఉన్నాయని.. దీనిపై అధికారులను హెచ్చరించినా పట్టించుకోలేదని ఢిల్లీ పోలీసులు చెబుతున్నారు. భద్రతా లోపాలపై ఇదే చివరి హెచ్చరిక అనికూడా వారు తెగేసి చెప్పారు.



రాజధాని వార్తలు
కలం

# లోకా సమస్తా సుఖినోభవంతు

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ ఏడాది ప్రజలను అష్టకష్టాలు పెట్టాయనడంలో ఎటు వంటి సందేహం లేదు. నూతన ఏడాదిలోనైనా ప్రభుత్వాలు ముందు చూపుతో వ్యవహరించి, చేసిన తప్పులను సరిదిద్దుకోవాలి. ఎందుకంటే 2017లో సుఖసంతోషాలు ప్రాప్తించాలని ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహించి మద్దతు ధరను ప్రకటించాలని, రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలని, పరిశ్రమల స్థాపనలతో కరెన్సీ నోట్లు వచ్చినా అవి కడుపునింపవని, దేశానికి వెన్నెముక రైతేనని పాలక వర్గాలు తెలుసుకొని ప్రవర్తించాలని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రాజధాని వాసులు హృదయం విశాలం చేసుకొని రాజధానికి తరలి వచ్చిన ఉద్యోగులకు, ప్రజలకు సరసమైన ధరలతో ఇళ్లను అద్దెకిచ్చి ఉద్యోగులకు, ప్రభుత్వానికి తోడ్పాటు నందిద్దాం. విద్య, వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. ఆడవారి మానప్రాణాలకు రక్షణ ఉండే, భవిష్యత్ బాలలంతా సుఖసంతోషాలతో ఎదిగే వాతావరణం కోసం దేశం ఎదురుచూస్తోందని ప్రభుత్వాలు మరిచిపోకూడదు. అంతులేని దురాశతో సామాన్యుడి జీవితం దుర్భరం చేస్తూ విద్య వ్యాపారంలా కాకుండా మానసికంగా విశాలమైన ఆలోచనా దృక్పథం కలిగి విద్యార్థిని ఉన్నత పౌరులను తయారు చేయాలని, విద్యంటే కరెన్సీ కట్టలు సమకూర్చుకుంటమే కాదని, స్వతంత్ర భావాలతో, స్వేచ్ఛాయుత ఆలోచనా విధానాలతో పిల్లలో సృజనాత్మకతను పెంచేవిగా ఉండాలని విద్యావేత్తలు కోరుతున్నారు. ఖార్ఖానా (కార్పొరేట్) విద్యాలయాల్లో విద్యార్థులను బాలకార్మికులిగా చేర్చకుండా తల్లిదండ్రులు వివేచనతో ప్రవర్తించాలని అప్పుడే దేశ భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని వారు భావిస్తున్నారు. పాలకులు అరచేతిలో స్వర్గం చూపుతూ ప్రజలను అష్టకష్టాలు పెట్టకుండా పెద్దమనస్సుతో వ్యవహరించాలని, అంతేకాకుండా ఇప్పటికే రాష్ట్రం మొత్తంమీద 5 లక్షల ఎకరాలను భూసేకరణచేస్తున్న ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిర్వాసితులను చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని విపక్షాలు కోరుతున్నాయి. అభివృద్ధి అంటే కట్టడాలు, పరిశ్రమలు, విదేశీ రుణాలు కాదని, భారతీయతను ప్రతిభింబించే విధంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎంత సంపాదించాం అనేది కాకుండా విలువలను పాటించే మనస్థత్వాన్ని ప్రజలు పెంచుకుంటూ, దురాశను, దుర్బుద్ధిని విడనాడాలి. వైరుద్ధ్యాలున్నా సమభావన పెంచుకోవాలి. మాటల మాంత్రికుడు ప్రధాని మోడీ అరచేతిలో స్వర్గం చూపి సామాన్యుడి అంగవస్త్రం కూడా తొలగించే ప్రయత్నాలు మానుకోవాలి. మంత్రులు తానా అంటే తందానాలా మాట్లాడి ప్రజలను హింసించి పైశాచిక ఆనందం పొందే వికృత మనస్థత్వాన్ని విడనాడాలి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నాలను రెండు తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు మానుకోవాలి. అధికారులు సంయమనంగా వ్యవహరించి ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉండాలి. న్యాయవ్యవస్థ వివక్షతను విడనాడి దేశంలోని పేదసాదలకు న్యాయ సహాయాన్ని అందించినపుడే ఆ వ్యవస్థపై సామాన్యులకు నమ్మకం కలుగుతుంది. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం అయిన పత్రికా విభాగం సంపాదనకోసం వార్తలను వ్యాఖ్యానాలుగా, నందిని పందిలా మార్చకుండా వార్తలను ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు అందించాలి. ఈ దేశంలో సామాన్యుడు చింతలేకుండా బ్రతికినప్పుడే దేశ స్వాతంత్ర్యానికి అర్థం చేకూరినట్లని ప్రజా నాయకులు గుర్తించాలి.

దేశంలో మైనార్టీలు, దళితులు, మహిళలు, పిల్లలపై నేరాలు ఘోరాలు జరగకుండా ప్రభుత్వ వ్యవస్థలను రాజకీయాలకు అతీతంగా బలపరచాలి. మతాలు, కులాలు, ప్రాంతాలు వారీగా రెచ్చగొట్టే వారిని ప్రజలు దూరంగా ఉంచాలి. ఎన్నికల రాష్ట్రాల్లోని ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే వారికే ఓటు వేయాలి.

పొరుగు దేశాలు ఉగ్రవాదాన్నికాకుండా, శాంతి ప్రేమలను అందించాలని కోరుకుందాం... చైనా మన దేశంపైకి కాలు దువ్వకుండా స్నేహహస్తం ఇవ్వాలని, గ్రీసు ప్రజలు ఆర్థిక మాంధ్యంనుంచి బయట పడాలని, సూర్యుడు అస్తమించని బ్రిటీష్ ప్రభుత్వం యూరప్ దేశాల నుంచి వైదొలగి (బ్రెక్సిట్)నా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని, సిరియా, పాలస్తీనా, ఈజిప్ట, టర్కీలాంటి మధ్య ఆసియాలో ఐఎస్ ఉగ్రవాదం సమసి పోయి, జరిగిన మారణకాండను పీడకలలా మరిచిపోయే పరిస్థితులు ప్రజలకు కలగాలని మనసావాచా కోరుకుందాం. అగ్రదేశాలు అణ్వాయుధ ఉత్పత్తిలో పోటీ పడకుండా ప్రపంచానికి పెద్దన్నలా తోట్పాటు నందించాలని, శ్వేతసౌధం జాతుల బేధాన్ని కాకుండా శాంతికి చిహ్నంలా మారాలని సకల మానవాళి కోరకుంటోంది. అంతరాలు, అంతర్గత విభేదాలు, వేధింపులు, సాధింపులు లేని సమసమాజం అఖిల లోకాలకు ఆదర్శంగా నిలిచే మానవత్వం పరిమళించాలని, సమస్త మానవాళికి శుభాలు చేకూరాలని మనసా, వాచా కోరుకుంటూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ...

మీ
ఎడిటర్

# రాయపూడిలో ఆప్కాబ్ బ్రాంచీ ప్రారంభం


కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌తో పిన్నమనేని వెంకటేశ్వరరావుతో గ్రామ పెద్దలు, రైతులు


రాయపూడి సోసైటీ అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి

**రాజధాని ప్రతినిధి-రాయపూడి :** వాణిజ్య బ్యాంకులకు ధీటుగా ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంకు(ఆప్కాబ్) సేవలను అందిస్తుందని ఆ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ పేర్కొన్నారు. రాయపూడిలో నూతనశాఖలను మాజీ ఎంపీపీ, రాయపూడి సోసైటీ అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ 1963లో రాష్ట్ర భాగస్వామ్యంతో ఆప్కాబ్‌ను స్థాపించినట్లు తెలిపారు.

హైదరాబాద్ ప్రధాన కార్యాలయం కలిగి 37 బ్రాంచీలతో, 53 సంవత్సరాలుగా ఖాతాదారులకు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. విభజన తరువాత విజయవాడలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీలో 15 బ్రాంచీలున్నట్లు తెలిపారు. 50 బ్రాంచీలు ఏర్పాటు చేయటానికి ఆర్బీఐ అనుమతులు పొందినట్టు తెలిపారు. వెలగపూడి సచివాలయంలో కూడా బ్యాంకును ఏర్పాటు చేయాలనే ఆలోచ చేస్తున్నామన్నారు. ప్రతి బ్రాంచికి ఏటీఎం సెంటర్లున్నట్లు తెలిపారు. మొబైల్ ఏటీఎంలు,మైకో ఏటీఎంలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రూ.పదివేల 700 కోట్ల లావాదేవీలు నిర్వహించామని. రాబోయే రోజుల్లో రూ. 12 నుంచి 13 వందల కోట్ల లావాదేవీలు నిర్వహించన్తున్నట్లు లక్ష్మీ పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆప్కాబ్ ప్రెసిడెంటు పిన్నమనేని వెంకటేశ్వరావు, సోసైటి డైరెక్టరులు మరియు గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

# మా చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

బృందానికి పదిలక్షల రూపాయలు వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుంది. పరిశ్రమలకు విద్యుత్ రాయితీలు కూడా ఉంటాయి. విద్యా వంతులైన యువతీ యువకులకు వృత్తిలో నైపుణ్యాభివృద్ధి కలిగించటానికి ప్రత్యేక వృత్తి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. మంజునాథ్ కమిషన్ నివేదిక అందిన తర్వాత నివేదిక ప్రకారం కాపుల రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ప్రకటించారు.

**ప్రశ్న : నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు....**

**మేఘలాదేవి:** పరిశ్రమలకాభివృద్ధి జరుగుతోంది వాటిలో ఉద్యోగాలు లభిస్తాయి. ప్రభుత్వం కూడా ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా గ్రూప్-1,గ్రూప్ -11, గ్రూప్ -4 ఉద్యోగాలకు భర్తీకి నోటిఫికేషన్‌లు ఇస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలే అయింది. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి నెరవేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికే చంద్రబాబునాయుడు తన పరిపాలనా దక్షతతో అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చి, రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలవటంకోసం అలుపెరగని యోధుడుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆయన కృషి అనితర సాధ్యం. సర్వజనహితమే తెలుగుదేశం ప్రభుత్వం విధానం. ప్రజాస్వామ్యం, ప్రజల అభివృద్ధి, సంక్షేమం, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి, పునర్నిర్మాణం ధ్యేయంగా ఆయన పాలన కొనసాగుతోంది. ఏమీ చేయలేని వాళ్లు, అభివృధి నిరోధకులుగా మారి అధికారం కోసం అర్రులు చాచే వారు విమర్శలు చేస్తూనే ఉంటారు. ప్రజలలో కులాలు చిచ్చును రేపి పబ్బం గడుపుకొంటున్న ప్రతిపక్ష నాయకులు గురించి పట్టించుకోకపోవటం మంచిది. రాష్ట్ర ప్రజలు అప్పుడూ.. ఇప్పుడూ...ఎప్పుడూ... ఇక ముందు కూడా చంద్రబాబుకు వెన్నంటి తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తారనటం కోసం సందేహం లేదు.

## గంగిరెడ్ల మేఘలాదేవి గురించి...

- గంగిరెడ్ల మేఘలాదేవి తెలుగు దేశం పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా వరుసగా మూడవ పర్యాయం పదవిని నిర్వహిస్తున్నారు.
- తెలుగుదేశం పార్టీ కార్మిక, ఉద్యోగ విభాగమైన ఎం.పి. తెలుగునాడు అంగన్‌వాడీ ఉద్యోగాల యూనియన్ (ఎ.పి.టి.ఎస్.ఎ.టి.సి)
- ఉభయ గోదావరి జిల్లాల సమన్వయ కర్తగా పార్టీ అధిష్టానం మేఘలాదేవిని గత యేడాది నియమించింది. ప్రస్తుతం ఆపదవిని కూడా ఆమె నిర్వహిస్తున్నారు.
- ఆంధ్రప్రదేశ్ విమెన్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఆమె 2016 జనవరిలో నియమితులయ్యారు. ప్రస్తుతం ఆ పదవిలో ఆమె కొనసాగుతున్నారు.

# అగ్రస్థానంలో ఏపీ

**కేంద్ర గ్రామీణవృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి అపరాజిత సారంగి**

**విశాఖపట్నం :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం అమల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి అపరాజిత సారంగి చెప్పారు. లేబర్ బడ్జెట్ వినియోగం, పనిదినాల కల్పనలోనే ఏపీ ఇతర రాష్ట్రాలకంటే ముందుందన్నారు. స్థానిక గ్రీన్‌పార్కు హోటల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి. వాటర్ కన్జర్వేషన్ మినష్ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి గృహానికి పనిదినాల కల్పనలో జాతీయ స్థాయిలో సగటున 37 పనిదినాలు కాగా, రాష్ట్రంలో 42 పనిదినాలను కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా జాతీయస్థాయిలో వర్క్షకంప్లీషన్‌రేట్ 19.77 శాతం ఉంటే, రాష్ట్రంలో 35.03 శాతం ఉందని తెలిపారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న నిధుల్లో 93.28 శాతం వెచ్చించి ఉపాధి హామీ పనులను పెద్దఎత్తున సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరాంతంలోపు 23 కోట్ల పనిదినాలు కల్పించేందుకు అవసరమైన అదనపు నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒక ప్రధాన మంత్రి క్రిష్ సంచాయియోజన పథకం కింద జిల్లా సాగునీటి ప్రణాళికలు వచ్చే ఏడాది జనవరి చివరికల్లా రూపొందించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల అనుసంధానంతో ఈ ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ ప్రణాళికలు ఎక్కువ విస్తీర్ణంలో భూములకు సాగునీరు అందజేసేలా ఉండాలని తెలిపారు. భూగర్భ జలాల సమస్య మరింత జఠిలం కాకుండా ప్రతి వర్షపు నీటిబొట్టును సద్వినియోగం చేసుకుంటూ సాగునీటి వనరులను అభివృద్ధి పరుచుకునే విధంగా ఈ ప్రణాళికలను రూపొందించాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో విశాఖజిల్లాలో రూపొందించిన జిల్లాసాగునీటి ప్రణాళికలను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురంజిల్లా కలెక్టర్ కోనా శశిధర్, గుంటూరు జిల్లా కలెక్టర్ కాంతీలాల్‌దండే, విజయనరం జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్, ప్రకాశంజిల్లా కలెక్టర్ సుజాతశర్మ తమ జిల్లాల సాగునీటి ప్రణాళికలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ బి.రామాంజనేయులు, అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మిశ్ర తదితరులతో పాటు 13 జిల్లాల్లో వ్యవసాయ, అనుబంధ శాఖలు, సాగునీరు, డ్వామా, గ్రౌండ్‌వాటర్ తదితర లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# గ్రూప్-1, గ్రూప్-3 నోటిఫికేషన్లు విడుదల

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ (ఏపీపీఎస్సీ) శనివారం పది వేర్వేరు నియామక ప్రకటనలు విడుదల చేసింది. వీటి ద్వారా మొత్తం 1300 పోస్టుల భర్తీ జరగనుంది. అందులో గ్రూపు-1 పోస్టులు సుమారు 78 ఉండగా, 1055 వరకూ గ్రూపు-3 పోస్టులున్నాయి. వీటితో పాటు గిరిజన, సాంఘిక, బీసీ సంక్షేమ శాఖాధికారులు, వసతిగృహ సంక్షేమాధికారుల పోస్టులు కూడా భర్తీ చేయనున్నారు. త్వరలో మూడు వేలకు పైగా మెడికల్ ఆఫీసర్ల పోస్టులు భర్తీ చేస్తామని అధికారులు తెలిపారు.

## దివ్యఖురాన్ కంఠస్థ పోటీలు


రషీద్, ఇబ్రహీం తదితరులు

**రాజధాని ప్రతినిధి-మంగళగిరి :** ముస్లిం చిన్నారులకు ఫిబ్రవరి 12న దివ్యఖుర్‌ఆన్ కంఠస్థ పోటీలు నిర్వహించనున్నట్లు పట్టణ కన్వీనర్ సయ్యద్ రషీద్ తెలిపారు. 3 నుంచి 12 ఏళ్ల వయసుగల బాలలందరూ పోటీల్లో పాల్గొనవచ్చని, నిర్ణయించిన గ్రూపులకు రూ. 10 వేలనుంచి రూ. 20వేల వరకూ బహుమతులుంటాయని అర్హత పొందిన ప్రతి విద్యార్థికీ ప్రొత్సాహక బహుమతులు, దివ్యఖుర్‌ఆన్ ఇవ్వబడుతుందన్నారు. జనవరి 10లోపు పూర్తి చేసిన దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తులు దర్స్‌గాహ్-ఎ- ఇస్లామిక్ స్కూల్‌లో లభిస్తాయని, వివరాలకు 9989574838 నంబర్‌ను సంప్రదించాలని రషీద్ తెలిపారు.

## ఇస్లామిక్ క్యాలెండర్ ఆవిష్కరణ



**రాజధాని ప్రతినిధి, మంగళగిరి :** మంగళగిరిలోని దర్స్‌గాహ్-ఎ-ఇస్లామిక్‌స్కూల్ కార్యదర్శి ఎస్‌డీ రషీద్ ఆధ్వర్యంలో ఎస్ఐవో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దీనిలో దివ్వ ఖురాన్ వాక్యాలు దువాలు, ప్రవక్త ప్రవచనాలు పొందుపరిచారు. వాటిలో నా ప్రభూ ! నాకు వివేకాన్ని ప్రసాదించు, నన్ను సజ్జనులలో కలుపు, తరువాత తరాల వారిలో నాకు మంచి పేరు ప్రసాదించు. నన్ను సుఖ సౌభాగ్యాల స్వర్గవనానికి వారసులైన వారిలో చేర్చు (ఖుర్‌ఆన్ 26 :83 -85) లాంటి దువాలు ఉన్నాయి. జెఐహెచ్ పట్టణ అధ్యక్షులు యూసుఫ్, సభ్యులు ఎస్‌కె సుబ్‌హన్, జెఐహెచ్ సభ్యులు అబ్దుల్‌రషీద్‌లు పాల్గొన్నారు.


విద్యుత్ వెలుగుల్లో రాయపూడి మెయిన్ రోడ్డులో ఆర్‌సీఎం చర్చి


రాయపూడి ముస్లిం వీధిలో లూథరన్ చర్చి


మందడం మెయిన్ బజార్‌లో తెలుగు బాప్టిస్ట్ చర్చి

## ప్రాణ నష్టంపై మౌనమేల ? : ఆప్

**న్యూఢిల్లీ :** నోట్ల రద్దుకు ఇచ్చిన 50 రోజులు గడువు ముగుస్తున్నా ఇంకా ప్రజల కష్టాలు తీరలేదు గాని ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం గొప్పలు చెప్పుకుంటున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ మండిపడింది. నవంబరు 8న పెద్ద నోట్ల రద్దు ప్రకటించిన నాటి నుండి వంద మందికి పైగా ప్రజలు ప్రాణాలు పోయాయని, ఈ అంశంపై ఇప్పటికీ ప్రధాని పెదవి విరిచి ఒక్క మాట మాట్లాడలేదని ఆప్ ప్రతినిధి అశుతోష్ అన్నారు. ఇంతమంది ప్రజలు చనిపోయినా మౌనంగా ఎందుకు ఉన్నారని ఆయన మోడీని ప్రశ్నించారు. 50 రోజుల తనకు సహకరించమని, ఆ తర్వాత భారత్ రూపురేఖలు మారుతాయన్న నరేంద్ర మోడీ ఇక ప్రజలకు సమాధానం చెప్పుకోవల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. నోట్ల రద్దుతో తీవ్రవాదాన్ని అరికట్టవచ్చుని చెప్పిన మోడీ భవిష్యత్తులో తీవ్రవాదుల దాడి జరిగితే ఆయన తన పదవికి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు.

## లోకాయుక్తలో కేసు నమోదు

**రాజధాని ప్రతినిధి, మంగళగిరి :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నదీ పరి వాహక ప్రాంతాల్లోని సుమారు 50 విలాసవంత భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ,ఏడాది క్రితం లోకాయుక్త కోర్టు లో కేసు వేసినట్లు నాన్ పొలిటికల్ జె.ఏ.సి.రాష్ట్ర అధ్యక్షులు అప్పికట్ల శ్రీహరి నాయుడు శనివారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. దీనిపై వివరణ ఇవ్వాలని లోకాయుక్త సి.ఆర్.డీ.ఏ.కమీషనర్ కు నోటీసులు జారీ చేసిందని అన్నారు.50 విలాసవంత భవనాల్లో సి.ఎం విశ్రాంతి గృహం,మంతెన సత్యన్నారాయణ రాజులకు చెందిన ప్రకృతి చికిత్స పేరుతో వైద్యశాల భవనాలు కూడా ఉన్నాయన్నారు.

# నూతన ఏడాదిలో వినూత్న తీర్మానాలు



నూతన ఏడాదిలోకి అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికీ అభినందనలు. కొత్త ఏడాది కొత్తదనం, కొత్త విధానం చాలా అవసరం. ఉదాహరణ నదిలో కొత్తనీరు ప్రవహిస్తూ పాతనీరుని నెట్టివేస్తుంది. అలాగే మనం నూతనంగా ఉండాలంటే పాత అలవాట్లు, పద్దతులు మార్చుకోవాలి. ఋతువులు మారుతూ, ప్రకృతిని మారుస్తు కాలం మారుతుంది. అది ప్రకృతి సహజం. 2016వ సంవత్సరం అనేక మార్పులు తీసుకొచ్చింది. అమెరికాలో కొత్త అధ్యక్షుణ్ణి మార్చింది. తమిళనాడులో తిరుగులేని అమ్మను మింగేసింది. మన ఆర్థిక విధానాన్ని అతలాకుతలం చేసింది. రూ. 500 రూ. 1000 నోట్లు రద్దు సామాన్యుణ్ణి ఇబ్బంది పెట్టగా, బడాబాబులను మాత్రం వదిలేసింది. మన సిద్దాంతాలు, ఆచారాలు పురాతనం కాలం నుంచి ఉన్నా కాలక్రమంలో మార్పులు చేర్పులు జరుగుతుండటంతో భాష, లిపి మారుతుంది. అంతే కాదు ఆలోచనా సరళి కూడా మారుతుంది. మార్పు సృష్టి ధర్మం, నైజం. మంచి మార్పును హర్షించాలి, సమర్థించాలి. మార్పుతో చెడును సంస్కరించాలి.

భారతీయతలో అన్నివర్గాలు, కులాలు ఒకరికి ఒకరుగా కలిసి జీవించే విధానం ఉంది. కలసి ఉంటే కలదు సుఖం అని అందరూ గ్రహించాలి. మైనార్టీలను, దళిత, గిరిజన, బడుగు వర్గాలను ప్రభుత్వం ఆదరించి ప్రోత్సహించాలి. అందరూ భారతీయులమని ఒకే తల్లి బిడ్డలంగా గుర్తెరగాలి. జాతీయ జెండాలోని మూడు రంగులు మూడు విభిన్న మతాలకు సంస్కృతులకు చిహ్నంగా నిలుస్తుంది. కాషాయం హిందుత్వానికి, తెలుపు క్రైస్తవులకు, ఆకుపచ్చ రంగు ముస్లింలకు ప్రతీకగా నిలుస్తాయి. ఈ మూడింటిని కలిపే అశోక ధర్మ చక్రం సమన్యాయం, సమ ధర్మానికి గుర్తు.

డిసెంబరు 31 అర్థరాత్రి 12 గంటల నుంచి నూతనవత్సరంలోకి అడుగు పెడుతున్నాము. దీనిని క్రైస్తవులంతా పవిత్ర దినంగా పరిగణిస్తారు. క్రైస్తవేతరులు కూడా దీనినే ప్రామాణికంగా గుర్తిస్తారు. ఈ సమయంలో మనలోని స్వార్థాన్ని, కుళ్లు, కుతంత్రాలను వదిలి మంచి మనస్సుతో అందరినీ గౌరవించి కలసి మెలసి ఉంటేనే మన సమాజానికి మంచి పేరు వస్తుంది. కొత్త కారు, టీవీలు, వస్త్రాలు చూడగానే బాగున్నాయంటారు. అయితే మనస్సు మార్చుకొని మంచిగా మారినవారిని తొందరగా నమ్మరు. ఒకరు నమ్మాలని కాదుగాని, మనం మారాలని తీర్మానించుకొని మంచి మనస్సు ప్రదర్శిస్తే ఆలస్యంగానైనా అందరూ గ్రహిస్తారు. మన ప్రవర్తన, పనుల బట్టి మన మనస్సు ఇతరులకు తెలుస్తుంది. మనస్సులో ఏముంటుందో ముఖంపై అది ప్రతిబింబిస్తుంది. బైబిల్లో ఒక సూక్తి ఉంది. "ఇదిగో పాతవన్నియూ గతించెను.. సమస్తమూ కొత్తవాయెను" ఈ నూతన ఏడాదిలో మీకు మంచి మనస్సు కలగాలని ఆయురారోగ్య, అభివృద్ధితో కూడిన జీవితం ఆ దేవదేవుడు మీకు ఇవ్వాలని కోరుకుంటున్నాము. వన్స్ ఎగైన్ హ్యాపీ అండ్ ప్రాస్పరస్ న్యూ ఇయర్....

**- గంజి పీటర్‌సాల్మాన్ రాజు,**
**యం.ఏ.యం.ఇడి.పి.హెచ్.డి**
**గంజి జయరావు గాస్పెల్ ట్రస్టు,**
**ఎడ్యుకేషనల్ అకాడమి,**
**రాయపూడి**

# అంతరిక్షంలో ఇస్రో విజయకేతనం



నెల్లూరుజిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్ర (షార్) నుంచి ఉపగ్రహాల ప్రమోగంతో శాస్త్ర పరిశోధన రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండ వివిధ దేశాలకూ సేవలందించేస్థాయికి ఎదగడం మన దేశానికి గర్వకారణంగా ఉంది. ఏకకాలంలో అత్యధిక శాటిలైట్‌లు పంపిన మూడో దేశంగా మన దేశం చరిత్ర పృష్టించింది. ముఖ్యంగా యువత శాస్త్రవిజ్ఞానంలో ఆస్తకి చూపడం అత్యంత ఆనందం కలిగించే విషయం. భవిష్యత్‌లో రాకెట్ ప్రయోగాల వ్యయం తగ్గేందుకు మన శాస్త్రవేత్తల కృషి అభినందనీయం. శత్రుదేశాల దాడిని అప్రమత్తంచేసే శాటిలైట్ ప్రయోగంతో అమెరికా వంటి దేశాలతో సంబంధం లేకుండా సొంత నావిగూషన్ అందుబాటులోకి తెచ్చిన కీర్తి మనకే చెందింది. తాజాగా యూరప్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించిన వాటిలో ఇస్రోకు చెందిన 20ఉపగ్రహం జీశాట్-18

**జనవరి 20 :** పీఎస్ఎల్‌వీ సీ-31 రాకెట్ ద్వారా ఐఆర్‌ఎన్‌ఎస్‌ఎస్-1ఈ 1425కిలోల ఉపగ్రహ కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. దీనిద్వారా రెండు సాంకేతిక పరికారాలను పంపించారు. స్వదేశీ నావిగేషన్ వ్యవస్థకోసం ఈ ఉపగ్రహ ప్రయోగం జరిగింది. ఈ సిరీస్‌లో మొత్తం 7 ఉపగ్రహాలున్నాయి. గతంలో 4 ప్రయోగించగా పంపారు. దేశంలోనే కాక 1500కిమీ పరిధిలో నావిగేషన్ వ్యవస్థ అందుబాబులోకి వస్తుంది. శత్రుదేశాల దాడిని ఇది ముందుగానే పసిగట్టి అప్రమత్తం చేస్తుంది. మన సొంత జీపీఎస్ సిస్టర్ ఇది.

**జూన్ 23 :** ఆర్ఎల్వీ (పునర్వినియోగం అంతరిక్ష వాహకనౌక) ప్రయోగం షార్‌నుంచి జరిగింది. ధ్వని కంటే ఐదురెట్ల వేగంతో నింగిలోకి 70కిలోమీటర్లు దూసుకువెళ్లి 11 నిమిషాలలో వర్చువల్ రన్‌వేపై సురక్షితంగా దిగింది. ఇస్రో మొదటిసారి ఈ తరహా రాకెట్‌ను ప్రయోగించింది. ఈ ప్రయోగంతో అంతరిక్ష ప్రయోగాల వ్యయం పదిరెట్లు తగ్గనుంది. సంప్రదాయ వాహనౌకలకు భిన్నంగా తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించి,నేలపైకి దిగడానికి వీలయ్యేమార్గం ఉంది

**జూన్ 22 :** సొంత ఉపగ్రహాలనేకాకుండా పోరుగు దేశాలకూ భారత్ తన అమూల్యసేవలను అందించే స్థాయికి ఎదిగింది. ఏకకాలంలో అత్యధిక ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టగలమని నిరూపించింది. రష్యా,అమెరికా దేశాల సరసన మన దేశం చేరింది. ఏకంగా 20 ఉపగ్రహాలను పీఎస్ఎల్‌వీ 34 వాహకనౌక అంతరిక్ష కక్ష్యలో దిగ్విజయంగా ప్రవేశపెట్టింది. కార్టోశాట్-2సీ, మన దేశ విద్యాసంస్థలకు సంబందించి రెండు ఉపగ్రహాలు, అమెరికా, కెనడా,జర్మనీ, ఇండోనేషియాకు అంతరిక్షంలోకి 17 ఉపగ్రహాలను వాహకనౌక అంతరిక్షంలోకి తీసుకెళ్లింది వీటిలో అమెరికాకు చెందినవి 1 భూమి చిత్రాలను తీసేవిఉన్నాయి. వీటిని కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు 26నిమిషాలు పట్టింది. ఒకేసారి 20 ఉపగ్రహాలను పంపడం ఆకాశంలో పక్షులు ఎగిరినట్లుగా ఉందని శాస్త్రవేత్తలు వ్యాఖ్యానించారు.

**ఆగస్టు 09 :** స్వదేశీ పరిజ్ఞానంతో వాతావరణ అధ్యయనానికి సంబంధించిన ఇన్సాట్-3డీఆర్ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. 250కోట్ల వ్యయంతో రూపొందించని ఈ ఉపగ్రహం బరువు 2,211 కిలోలు, ఈ ఉపగ్రహం వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనావేస్తుంది. సముద్రగాలి దిశలను గమనించి వాతావణ పరిశోధనలకు చేయూతనందిస్తుంది. ఈ ప్రయోగంతో క్రయోజనిక్ ఇంజన్‌కు మూడో విజయం చేకూరినట్లయింది.

**ఆగస్టు 28 :** షార్ నూతన సాంకేతిక పరిజ్ఞాన పరంపరలో మరో కలికితురాయి చేరింది. కేవలం ఇంధన మాత్రమే తీసుకువెళ్లి భూ వాతావరణంలోని ప్రాణవాయువును అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ లాంచ్ వెహికల్(ఏటీవీ)-20 నింగిలోకి ప్రయోగించారు. గతంలో ఇంధనం మండించేందుకు అమ్మోనియం క్లోరేట్స్ ఆక్సిజన్ వినియోగించేవారు. ఈ ప్రయోగంతో భవిష్యత్తులో రాకెట్ ప్రయోగాల వ్యయం తగ్గనుంది. దీనిద్వారా బరువైన రాకెట్లను ప్రయోగించే అవకాశం ఉంది. ఈ రాకెట్ మొదటి హైడ్రోజన్ నిర్వేశించిన ఈ రాకెట్ మోసుకెళ్లగలదు. ఈ ప్రయోగంతో భారత్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, రష్యా, అమెరికా వంటి అగ్ర దేశాల సరసన భారత్ నిలబడింది.

**సెప్టెంబర్ 26 :** పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సీ-35 ప్రయోగం విజయంసాధించింది. మొదటిసారి బహుళ కక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టి అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించి ఇస్రో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఇస్రో చరిత్రలో అత్యంత సుదీర్ఘ ఉప్రగహాల ప్రయోగంగా 15నిమిషాలకు స్పాట్ శాట్-1, భూమికి 730కిమీటర్ల ఎత్తులోని ధృవ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన అంనతరం 20నిమిషాలలో 7 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశ పెట్టారు. ఈ ఉపగ్రహ ప్రయోగంతో సముద్రంలో వచ్చే తుపానులు, సునామీలు, వాతావరణ పరిస్థితులను ముందుగానే తెలుసుకోవచ్చు.

**అక్టోబర్ 6 :** సీ-బ్యాండ్,ఎక్స్‌టర్నల్ సీ-బ్యాండ్, క్యు-బ్యాండ్‌ల సేవలను నిరంతరాయంగా అందించేందుకు సమాచారం ఉపగ్రహం జీశాట్-18ని ఫ్రెంచ్ గయానా కొరో నుంచి ఎరియానే స్పేస్ వెహికల్ ద్వారా దీని ప్రయోగించడం జరిగింది. భూగోళంపై ఏర్పాటుచేసే యాంటినీలు ఉపగ్రహ దిశను గుర్తించే విధంగా కచ్చితంగా సంకేతాలు పంపేందుకు క్యుబ్యాండ్ బేకన్ ప్రయోగం జరిగింది. సోలార్ ప్యానల్స్,యాంటీనాలు,టెలివిజన్, టెలీకమ్యూనికేషన్, విశాట్,న్యూస్ సేకరణ,డిజిటల్ శాటిలైట్ ఎలా పనిచేస్తున్నాయో గమనించేందుకు 15 ఏళ్లపాటు పనిచేసే జీశాట్-18 74 డిగ్రీల తూర్పు రేఖాంశం వద్ద ఉంటుంది. ఇస్రోకు చెందిన ప్రస్తుత 14 టెలికం వ్యవస్థ నిర్యహణ ఉపగ్రహ ప్రయోగాల్లో జీశాట్-18 చేరింది.

**డిసెంబర్ 6:** 321 టన్నుల బరువు, 44.4 మీటర్ల ఎత్తు పీఎస్ఎల్వీ రాకెట్‌శ్రేణిలో 38వ ప్రయోగం సీ-36 రాకెట్. ఇందులో 1,235కిలోల బరువు కలిగిన రీసోర్స్ శాట్-2ఏ ఉపగ్రహాన్ని పంపారు. ఇందులో ఎక్స్‌ఎల్వీ 6 స్టాప్ ఆన్ మోటార్ ఉపయోగించారు. వాతావరణంపై అధ్యయనాకి ఈ ఉపగ్రహం వినియోగిస్తారు. 1994 నుండి 2016 వరకు పీఎస్‌ఎల్వీలు 121 శాటిలైట్లను అంతరిక్షంలోకి మన దేశానికి చెందినవి.

## టాటామోటార్స్ ప్రచారకర్తగా అక్షయ్ కుమార్


వచ్చే నెల నుంచి ప్రచారం షురూ



**న్యూఢిల్లీ :** బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ టాటామోటార్స్ వాణిజ్య వాహనాలకు ప్రచారకర్తగా పనిచేస్తారు. ఈ మేరకు నాడు సంతకాలు కూడా జరిగాయి. అక్షయ్‌కు భారతీయ సినిమాల్లో ఒరిజినల్ ఖిలాడీ అని పేరు ఉంది. ఆయన నటించిన ఖిలాడీ చిత్రాలన్నీ బ్లాక్‌బస్టర్ హిట్లయ్యాయి. జనవరిలో టాటామోటార్స్ కొత్త వాణిజ్య వాహనాలను విడుదల చేయనుంది. దీనికి కుమార్ ప్రచాకర్తగా పనిచేస్తారు. టాటామోటార్స్ కుమార్‌తో ఉన్న వాణిజ్య ప్రకటనలను మల్టీ మీడియా ద్వారా జనవరి మొదటి వారం నుంచి ప్రచారం మొదలుపెడుతామని టాటామోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్ర ఫిష్‌రోడియా చెప్పారు. అక్షయ్‌కుమార్‌కు ఉన్న ప్రజాదరణతో టాటామోటార్స్ వాణిజ్య వాహనాలు అమ్మకాలు పెరుగుతాయని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అక్షయ్‌కుమార్ మాట్లాడుతూ టాటాబ్రాండ్ అత్యంత నమ్మకమైన బ్రాండ్ అని.. అలాంటి ట్రక్కుల రంగం గురించి టాటాలకు తెలిసినంతగా మరెవ్వరికి తెలియదని కుమార్ అన్నారు. టాటాలను మించిన బ్రాండ్‌లేదని కొనియాడారు.

## ఏపీ ప్రత్యేకహోదా కోసం కేంద్రాన్ని ఆదేశించండి

రాష్ట్రపతి ప్రణబ్‌కు ఏపీసీసీ వినతి



**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు ఏపీ రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం, 2014లో పొందుపర్చిన అంశాలను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీని ఎపిసిసి అభ్యర్థించింది. అదే విధంగా నోట్ల రద్దు వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని కేంద్రానికి ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞాప్తిచేసింది. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం ఇక్కడ రాష్ట్రపతి నిలయంలో ప్రణబ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని రాజ్యసభ సాక్షిగా నాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ హామీ ఇచ్చారని, ఈ విషయం కేంద్రం దృష్టికి పలుమార్లు తీసుకువచ్చినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగి 30 నెలైందని, ప్రత్యేక హోదా రానందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం. నష్టం జరుగుతోందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తూ విభజన చట్టంలో పేర్కొన్నారని, అందుకు అనుగుణంగా కేంద్రమే ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తి చేయాల్సి ఉంటుందని, అయితే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన చట్టానికి విరుద్ధంగా నిర్మాణ బాధ్యతలను ఏపీ ప్రభుత్వానికే అప్పగించిందని చెప్పారు. ప్రత్యేక హోదా విషయంలో ఏపీకి న్యాయం జరిగేలా తగుచర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. రూ.500, రూ.1000 నోట్ల రద్దు వల్ల రాష్ట్రంలోని చిరువ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డబ్బులకోసం బ్యాంకులు, ఏటీఎంల వద్ద క్యూలో నిలబడి చనిపోయిన దుర్ఘటనలు కూడా జరిగాయని రాష్రపతి దృష్టికి తెచ్చారు. రైతులు పరిస్థితి అధ్వాన్నంగా మారిందని తెలిపారు. చిన్న పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఏర్పడిందని పేర్కొన్నారు. మెజారిటీ ప్రజలకు ఇబ్బందులు కలగడమే గాక ఆర్థికంగా రాష్ట్రం దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రఘువీరారెడ్డి అభ్యర్థించారు.

## ట్రంప్ ఫోను ఖరీదు కోటిరూపాయలు

**వాషింగ్టన్ :** మరికొద్ది రోజుల్లో అమెరికా అధ్యక్ష పీఠంపై కూర్చోనున్న డొనాల్డ్ ట్రంప్ అభిమానుల కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ఐఫోన్ మరి ధర అక్షరాలా లక్షా 51 వేల డాలర్లు. భారతీయ కరెన్సీలో రూ.1.2 కోట్లు ! అత్యంత ఖరీదైన ఈ ఫోన్లను యూఏఈలోని షార్జాలో ఉన్న 'గోల్డ్‌జెనీ' అనే సంస్థ విక్రయిస్తోంది. వీటి ప్రత్యేకత ఏమిటంట... ఫోన్ మాములు ఐఫోన్. కానీ.. స్వచ్ఛమైన బంగారంతో చేసిన స్మార్ట్‌కేసులో ఉంటుంది. ఆ కేసులో వజ్రాలనూ పొదిగారు. దానిపై డొనాల్డ్ ట్రంప్ ఫొటో, పేరు ముద్రించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలిచిన నేపథ్యంలో.. బంగారంతో చేసిన స్మార్ట్‌ఫోన్ కావాలని చైనాకు చెందిన ఓ మహిళ గోల్డ్‌జెనీ సంస్థను అడిగిందట. అప్పటి నుంచి బంగారు హంగులతో 'ట్రంప్ ఫోన్లను తయారు చేయడం ప్రారంభించినట్లు ఆ సంస్థ వచ్చాయని.. మున్ముందు గిరాకీ తర్వాత 9 ఆర్డర్లు వచ్చాయని.. మున్ముందు గిరాకీ మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. వినియోగ దారులు కోరిన విధంగా వస్తువులకు ఖరీదైన మేకోవర్లు చేసివ్వడంలో గోల్డ్‌జెనీ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

## తిరుమలపై 10 మెగావాట్ల సౌరవిద్యుత్ కేంద్రం

**హైదరాబాద్ :** ప్రముఖ గాంజెస్ ఇంటర్నేషనల్ సంస్థ తిరుమల తిరుమతి దేవస్థానం కొండపై 10 మెగావాల్ల సౌరవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభిస్తోంది. ఉపరితలంపై కాకుండా నేలబారు సౌరవిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా తమ విద్యుత్ అవసరాలను వివిధ దేవాలయ ట్రస్టులు అధిగమిస్తున్నాయి. ఇందులో భాగంగానే టిటిడి తిరుమలలో పదిమెగావాట్ల సౌరవిద్యుత్ కేంరదం ఏర్పాటుచేసేందుకు గాంజెస్ ఇంటర్నేషనల్‌కు అనుమతినిచ్చింది. ఈ కేంద్రంతో రోజుకు 44 మెగావాట్ల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. వినియోగంలో లేని భూములను సోలార్ విద్యుత్ కేంద్రాలకు కేటాయిస్తున్నట్లు టిటిడి వెల్లడించింది. టిటిడి ట్రస్టు ఈ కేంద్రం నిర్వహణ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. టిటిడి లాంటి పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రంలో సౌరవిద్యుత్ కేంద్రం ఏర్పాటుచేసేందుకు తమకు అవకాశంరావడం గర్వకారణంగా ఉందని గాంజెస్ ఇంటర్నేషనల్ సిఇఓ వినయ్‌గోయల్ వెల్లడించారు. టెలికాంటవర్లు, మాడ్యూల్ మౌంటింగ్ సోలార్‌పవర్ కంపెనీలకు అవసరమైన సోలార్ ప్యానెళ్లు, సివిల్ ఎలక్రిక్ పనులు అందిస్తుంది. పవన విద్యుత్ యంత్రాలు, పవర్ ట్రాన్స్‌మిషర్, రైల్వే విద్యుదీకరణ వంటివి గాంజెస్ ఇంటర్నేషనల్ నిర్వహిస్తుందని తెలిపారు.

## ఫాదర్ థామస్‌ను విడిపిస్తా

**న్యూఢిల్లీ :** యెమన్‌లో అపహరణకు గురైన భారత క్యాథలిక్ చర్చ్ ఫాధర్ థామస్ ఉజన్నాలీల్‌ను సురక్షితంగా తీసుకువస్తామని విదేశాంగ మంత్రి సుష్మాస్వారాజ్ స్పష్టం చేశారు. ఇటీవల ఐసీస్ ఉగ్రవాదుల చేతిలో ఆపహకరణకు గురైన థామస్ తనను రక్షించాలంటూ పోప్ ప్రివిన్స్‌తో పాటు భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఓ వీడియోను పోస్టు చేశారు. దీనిపై ట్విట్టర్‌లో స్పందించిన సుష్మాస్వరాజ్ థమస్ భారత దేశస్థుడని, భారత్‌కు చెందిన ప్రతీ పౌరుడి భద్రత తమపై ఉందని, ఆయనే సురక్షితంగా బయటకు తీసుకువస్తామని ఆమె పేర్కొన్నారు. గతంలో అపహరణకు గురైన పాథర్ అలెక్స్ ప్రేమ్‌కుమార్, జుడియత్ డిసౌజాను అఘనిస్తాన్ నుంచి సురక్షితంగా విడిపించుకువచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అలాగే థమస్‌ను కూడా విడిపించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. కాగా కేరళకు చెందిన థమస్ ఉజన్నాలీల్‌ను ఐసీస్ ఉగ్రవాదులు యెమన్‌లోని మధర్ థెరిస్సా చారిటెబుల్ ట్రస్ట్‌పై దాడి చేసి అపహరించుకుపోయారు.

## 20 వేల ఎన్జీవోల ఎఫ్‌సార్ఎ లైసెన్స్‌లు రద్దు

జట్టాల ఉల్లంఘన ఆరోపణలే కారణం


ప్రస్తుతం చెల్లుబాటయ్యే ఎన్జీవోలు 13వేలే

**న్యూఢిల్లీ :** దేశంలోని మొత్తం 33 వేల స్వచ్ఛంద సేవా సంస్థల్లో (ఎన్జీవోలు) 20వేలు ఎన్జీవోల ఎఫ్‌సిఆర్ఎ (ఫారిస్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) లైసెన్సుల్ని రద్దు చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. విదేశీనిధుల్ని స్వీకరించడం నిషేధించినా, ఆ సంస్థలు చట్టాలను ఉల్లంఘించాయని ప్రభుత్వం పేర్కొంది. మిగిలిన 13వేల సంస్థలు మాత్రమే చట్టబద్ధమైనవిగా గుర్తింపు పొంది ఉంటాయని తెలిపింది. హోంమంత్రిత్వశాఖ విదేశీయుల విభాగం సమీక్షా సమావేశం సందర్భంగా కేంద్రహోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సమక్షంలో ఈ నిర్ణయం జరిగింది. ఎన్జీవోల పనితీరుపై సమీక్షకు కసరత్తు కసరత్తు ఏడాది కిందటే మొదలైందనీ, ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతుందనీ అధికారవర్గాలు తెలిపాయి. కాగా, చెల్లుబాటయ్యే 13వేల ఎన్జీవోలలో సుమారు 3వేల వరకూ రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇక మొటిసారిగా ఎస్‌సీఆర్ఏ కింద రిజిస్ట్రేషన్ కోసం 2 వేల కొత్త సంస్థల నుంచి హోం వ్యవహారాల శాఖకు దరఖాస్తులు వచ్చాయి. అదనంగా మరో 300 ఎన్జీవోలు ప్రస్తుతం ముందస్తు అనుమతిపొందింగ కేటగిరీలో ఉన్నాయి. అయితే ఇవి ఇంకా ఎఫ్‌సీఆర్ఏ కింద రిజిస్టర్ కాలేదు. ఎప్‌సీఆర్ఏ ప్రకారం, ముందస్తు అనుమతి కేటగిరిలో ఉంచిన ఎన్జీవో హోం మంత్రిత్వశాఖ నుంచి అనుమతి తీసుకోకుండా విదేశాలనుంచి నిధులను పొందడం నిషేధం. కాగా, ఇంతకుముందే రామకృష్ణామిషన్, మాతా అమృతానందమయి మఠ్, చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా డియోసెస్ ఆఫ్ మద్రాస్‌తో సహా 1,736 ఎన్జీవోలు తమ రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించుకోనందున విదేశీ నిధులను ఇక ఎంతమాత్రం పొందలేవని నవంబర్ 11న సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ సంస్థలు తమ లైసెన్సుల రెన్యూవల్‌కు అవసరమైన పత్రాలను నవంబర్ ఎనిమిదో తేదీకల్లా సమర్పించలేకపోతే వాటి లైసెన్సులకు కాలం చెల్లిపోయింది. అలాగే, దేశవ్యతిరేక కార్యకలాపాలతో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో 25 ఎన్జీవోల రిజిస్ట్రేషన్ రెన్యూవల్స్‌ను కేంద్రం ఇంతకుముందే తిరస్కరించింది.






## రేటింగ్స్ కోసం పాకులాట



**న్యూఢిల్లీ :** భారత్ రేటింగ్ స్థాయిని పెంచాలంటూ అంతర్జాతీయ రేటింగ్ ఏజన్సీ మూడీస్‌ను మోడీ సర్కారు పాకులాడుతోంది. భారత్ రేటింగ్ స్థాయిని స్థాయిని బిఎఎ3గా ధృవీకరిస్తూ ఈఏడాది నవంబరు 16న మూడీస్ జారీ చేసింది. ఈ ఏజన్సీ అమెరికా కేంద్రంగా పని చేస్తోంది. కాగా, భారత్ ఆశిస్తున్నట్లుగా రేటింగ్ స్థాయిని పెంచేందుకు తాము అర్హమైనవిగా భావిస్తున్న పరిణామాలు భారత్‌కు ప్రస్తుతం లేవని సావధానంగా వెల్లడించింది. రేటింగ్ విషయమై మూడీస్‌కు భారత్‌కు సదుమ సాగిన మంతనాలను విశ్లేషించిన అనంతరం రాయిటర్స్ వార్తాసంస్థ ఈమేరకు ఒక కథనాన్ని ప్రచురించింది. అంతేకాక, రేటింగ్ స్థాయిల గణనకు తాము అనుసరించే విధానాలను సెప్టెంబరు 30నే భారత్‌కు మూడీస్ స్పష్టం చేసినట్లుగా కథనం సాగింది. దీనికి సంబంధించి మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మేరీ డిరాన్‌కు భారత ఆర్థిక మంత్రిత్వశాఖ పంపిన ఇమెయిల్ వివరాలను రాయిటర్స్ ఉందహరించింది. భారత్ ఆర్థికలోటు, అప్పుల భారం, బ్యాంకుల డొల్లతనాలను ఏకరువు పెడుతూ తమ చర్యను సమర్ధించుకుంది. 2014లో నరేంద్రమోడీ అధికారం చేపట్టిన తరువాత దేశ ఆర్థిక వృద్ధికి, విదేశీ పెట్టుబడులు రాబట్టేందుకు బీజేపీ ప్రభుత్వం ఎంగానో పాటుపడిందన్న భారత్ వాదనను మూడీస్ తోసిరాజంది. దీంతో పెట్టుబడుల కోసం అతి తక్కువ కాలంలోనే అసంఖ్యాకంగా విదేశీ పర్యటనలు జరిపిన మోడీ వండివారుస్తున్న ఆర్థిక విధానాలు భారత్ ప్రతిష్టను అంతర్జాతీయంగా మనకబార్చేదిగా వుందనేందుకు సాక్ష్యంగా నిలుస్తోంది. దేశ ఆర్థికవ్యవస్థలకు రెండితలుగా రుణభారం మోస్తున్న జపాన్, పోర్చుగల్ దేశాల రేటింగ్ స్థాయి బిఎఎ కన్నా బిఎఎ3 రేటింగ్‌తో భారత్ వెనుకబడి ఉన్న వాస్తవం ఇపుడు బీజేపీ సర్కారుకు మింగుడుపడటం లేదు. దీంతో రేటింగ్ స్థాయిని ఎలా గోలా పెంచుకునేందుకు గాను ఏకంగా మూడీస్ సంస్థతోనే లాబీయింగ్ జరిపినట్లుగా రాయిటర్స్ కథనం. విదేశీ పెట్టుబడుల ఆకర్షణకు మరింత మెరుగైన రేటింగ్ అవసరమని భావిస్తున్న సమయంలో మెరుగైన రేటింగ్‌కు భారత్ ఇంకా చేయాల్సింది ఎంతగానో వుందంటూ మూడీస్ స్పష్టం చేసింది. సుమారు 136 బిలియను డాలర్లకు పేరుకు పోయిన మొండి బకాయిల విషయంలో మూడీస్ వ్యక్తం చేస్తున్న ఆందోళన అర్ధరహితమంటూ భారత్ వాదించింది. భారత ఆర్థిక మంత్రితవ్వశాఖకు మూడీస్‌కు సదుమ సాగిన మంతనాలను ఉదహరిస్తూ రాయిటర్స్ కథనం సాగింది. రేటింగ్ కోసం మూడీస్‌తో భారత్ లాబీయింగ్ జరపడాన్ని 'పూర్తిగా అసాధరణ' మైనదిగా భారత ఆర్థిక మంత్రిత్వశాఖ మాజీ ప్రధానాధికారి అరవింద్ మాయారామ్ అభివర్ణించారు. రేటింగ్ ఏజన్సీల మీద వత్తిడి తేవడానికి ఎలాంటి మార్గాలూ లేవన్నారు. కాగా, స్థూలదేశీయోత్పత్తి (జిడిపి) 21 శాతానికి చేరువగా ఉన్నప్పటికీ బిఎఎ3రేటింగ్‌కు అవసరమైన ఆదాయాల శాతం 27.1ని భారత్ సాధించలేక పోయిందని మూడీస్ తెలిపింది. దీనిపై డిరాన్ స్పందిస్తూ మొండిబకాయిల వసూలుకు భారత్ సమీద భవిష్యత్తులో తీసుకుకోనున్న చర్యలను ప్రశ్నించారు.

## ఆచి తూచి అడుగులు వేస్తున్న శశికళ



**చెన్నై :** పార్టీ పగ్గాలు తీసుకునే విషయంలో జయనెచ్చెలి వీకే శశికళ అంత తొందరప డడంలేట. ఈ విషయాన్ని స్వయంగా పార్టీ నేతలే చెబుతున్నారు. జయలలిత మరణంతో అన్నాడీఎంకేను దాదాపు తన చెప్పుచేతల్లోకి తీసుకున్న శశికళకు త్వరలో అధికారికంగా పార్టీ పగ్గాలు అప్పగించాలని పార్టీ కార్యదర్శుల సమావేశంలో నిర్ణయించారు. ఈమేరకు 29న పార్టీ జనరల్ కౌన్సిల్ మరోమారు భేటీ అయి శశికళకు పట్టాభిషేకం చేయాలని భావించింది. శశికళకు పార్టీ పగ్గాలు అప్పగించాలన్న నిర్ణయాన్ని పార్టీ నేతను హెచ్చరించినట్టు సమాచారం " ఆమె మనసులో ఏముందో ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రతి ఒక్కరి సలహాలను ఎంతో ఓపికగా స్వీకరిస్తున్నారు. ఆమె నిర్ణయం కోసం మేం ఎదురు చూసున్నాం" అని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. మరోవైపు శశికళకు పార్టీ పగ్గాలు అప్పగించాలన్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ బహిష్కరణకు గురైన రాజ్యసభ ఎంపీ శశికళ పుష్ప కోర్టుకెక్కడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## దేశానికే ఆదర్శంగా "మోరి"

**రాజధాని ప్రతినిధి-అమరావతి :** దేశంలోనే ప్రప్రథమంగా తూర్పుగోదావరి జిల్లా మోరి గ్రామంలో ఫైబర్ గ్రిడ్ సేవలను ప్రభుత్వం ప్రారంభించనుంది. ప్రతి కుటుంబానికి అందుబాటులోకి తీసుకువచ్చే ఈ బృహత్తర డిజిటల్ కార్యక్రమాన్ని ఈ నెల 29న ముఖ్యంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. అంతేకాకుండాడిజిటల్ లావాదేవీల ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో ఈ గ్రామంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి వ్యక్తికి అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే మోరి గ్రామంలో 5 ప్రాధాన్యత అంశాలను ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవడంతో విశేష గుర్తింపు పొందడమే కాకుండా రాష్ట్రానికే ఒక మోడల్ గ్రామంగా నిలవడంతో పాటు ఫైబర్ సేవలు, డిజిటల్ లావాదేవీల్లో దేశానికే ఆదర్శంగా నిలవనుంది. ఈ గ్రామాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత గ్రామంగా నగదు రహిత లావాదేవీలు, ఎల్‌ఈడీ బల్బుల వినియోగం. డిజిటల్ క్లాస్ రూమ్‌లు, నీటి వినియోగ సంఘాల పనితీరును ఇంటర్నెట్ ద్వారా సమన్వయం చేసుకోవడం వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయి. అధికారులు తమ శక్తి వంచన లేకుండా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిపేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ విధానాల్లో భాగంగా 21 అంశాలతో కూడిన ప్రాధాన్యత కార్యక్రమాలతో ఈ గ్రామాన్ని స్మార్ట్ విలేజ్‌గా తీర్చిదిద్దుతున్నారు. దీనికి ప్రజలు తమ వంతు సహకారం అందించడమే కాకుండా గ్రామాభివృద్ధితో పాటు పంచుకుంటున్నారు. గ్రామాన్ని పూర్తి ఓడిఎఫ్‌గా నిలిపేందుకు స్థానికులు, ఎన్‌ఆర్‌ఐలు విశేషకృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా 263 మరుగుదొడ్లను నిర్మించారు. యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఎన్‌ఆర్‌ఐ సంస్థల ఆధ్వర్యంలో 15 స్టార్టప్ కంపెనీలను ఈ నెల 29న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. విదేశాల్లో స్థిరపడిన ఎన్ఆర్ఐలు స్వయం సహాయక మహిళా సంఘాలకు రాయితీతో సెల్‌ఫోన్లను అందిస్తున్నారు. తద్వారా ప్రతి ఒక్కరిని డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సహంపెరిగింది.

అదే విధంగా ఫైబర్ గ్రిడ్ విధానంలో ప్రతి ఇంటికి 15 ఎంబిపిఎస్‌స్పీడ్‌తో 5జిబి ఇంటర్నెట్, 250 ఛానల్స్, మూడు టెలిఫోన్లు ఏపీ ప్రభుత్వం దేశంలోనే తొలిసారి ఈ గ్రామానికి అందించనుంది. ఫైబర్ గ్రిడ్ ఏర్పాటుతో పూర్తి డిజిటల్ గ్రామంగా మోరి రూపుదిద్దుకోనుంది. వీటితోపాటు ఎల్‌ఈడీ గ్రామంగా మోరీ గుర్తింపు పొందింది. దేశంలోనే మిగతా గ్రామాలతో పోల్చుకుంటే ఈ గ్రామంముందు వరుసలో ఉంది. డిజిటల్ క్లాస్ రూమ్‌లు, అగ్రికల్చర్ వాటర్ ట్యాంక్స్, స్మార్ట్ విలేజ్, ఎల్‌ఈడీ బల్బులు, ఓడీఎఫ్, నగదు రహిత లావాదేవీల్లో ముందంజలో ఉంది.

## అమరావతిలో పెట్టుబడులు ఉభయతారకం

**రాజధాని ప్రతినిధి :** అపార జలవనరులు, విద్యుత్ కష్టించి పనిచేసే మానవ వనరులున్న ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు ఉభయలాభతారకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జపాన్ నుంచొచ్చిన పారిశ్రామిక వేత్తల బృందానికి స్పష్టం చేశారు. జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ (జైకా) సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీషిన్యా ఎజిమా ఆధ్వర్యంలో జైకా దక్షిణాసియా విభాగ సీనియర్ డైరెక్టర్ ఇనాడాపియోసుకి, భారత ముఖ్యప్రతినిధి టి.టాంగే, భారత ప్రతినిధి సంజీవ్‌మొహల్కర్‌లు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలుసుకున్నారు. అమరావతి నగర నిర్మాణంలో భాగస్వాములు కావాలన్న తమ ఆకాంక్షను ఈ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. జపాన్‌తో ఆంధ్రప్రదేశ్‌కున్న సాంస్కృతిక సంబందాల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో బౌద్ధం అమరావతి నుంచే విస్తరించిదని ముఖ్యమంత్రి జపాన్ బృందానికి తెలిపారు. ప్రపంచంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలుగుతున్న జపాన్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో తమ సాంకేతికతను మేళవించాలని విజ్ఞప్తి చేశారు. అందుకుముందు

**జపాన్ బృందానికి సూచించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

జపాన్ దేశంలో నిర్వహించిన రవాణారంగ అధ్యయనాలపై ఈ బృందం సీఆర్‌డీఏ అధికారుల్తో చర్చించింది. ప్రభుత్వ భవనాల సముదాయాల నిర్వహణకవసరమైన విద్యుత్‌ను ముందుగానే అంచనాలేసి నిర్మాణ సమయంలోనే అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని ఈ బృందం సీఆర్‌డీఏకు సూచించింది. నిర్మాణంలోనే ఇంధన పొదుపు పూర్తిస్థాయి సామర్థ్య వినియోగాన్ని అవలంభించాలని పేర్కొంది. అలాగే ప్రకృతి విపత్తుల సమయంలో అతి తక్కువ నష్టంతో తట్టుకునిలబడే శక్తి గల భవనాల్నే నిర్మించాలని పేర్కొంది. రాజధాని నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, రవాణా వ్యవస్థల అధ్యయనానికి సంబంధించి ఈ బృందం సీఆర్‌డీఏలో ఓ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. ఇప్పటికే రాష్ట్రంలో జాపర్‌కు చెందిన కోబెల్ వంటి కంపెనీలు తమ కార్యకాలాపాలు నిర్వహిస్తున్నాయి. పరిపాలనా నగరంలో భాగంగా 40 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రధాన భవనాల నిర్మాణంలో ఈ సంస్థ పాలుపంచుకుంటుంది. ఇందులోనే హైకోర్టు, అసెంబ్లీ 2017లో అమరావతిలో కాలచక్ర ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు సీఆర్‌డీఏ అధికారులు జపాన్ బృందానికి తెలిపారు. ఈ కార్యక్రమానికి బౌద్ధమతగురువు దలైలామారానున్నారు. 2009లో అమరతిలో దలైలామ కాలచక్రను నిర్వహించిన సంగతిని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. 2019లో జాతీయ క్రీడల్ని కూడా ఇక్కడ నిర్వహించాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశంగా పేర్కొన్నారు.



జపాన్ ప్రతినిధులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

# రాష్ట్రానికి మరో జాతీయ విద్యాసంస్థ

- నెల్లూరులో 'ఆర్‌ఐఈ'కి కేంద్రమంత్రుల శంకుస్థాపన
- పాఠశాల ఉపాధ్యాయ విద్యకు మరింత ఊతం
- 4 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి ప్రాతినిధ్యం

**రాజధాని ప్రతినిధి–విజయవాడ :** రాష్ట్రానికి మరో జాతీయ విద్యా సంస్థ మంజూరైంది. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్, ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలో నడిచే రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఆర్‌ఐఈ)ను కేంద్ర మానవ వనరుల అభివృద్ధిమంత్రిత్వశాఖ నెల్లూరులో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా వెంకటాచలం మండలం చవటపాలెంలో కేంద్రమంతులు ఎం. వెంకయ్యనాయుడు, ప్రకాష్ జవదేకర్ శంకుస్థాపన చేశారు. ఒకప్పుడు రీజనల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఆర్‌సీఏ)గా ఉన్న విద్యను ప్రస్తుతం ఆర్‌ఐఈగా వ్యవహరిస్తున్నారు. విద్యావ్యవస్థలో న్యాణతతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో భారత్ ప్రభుత్వం 1963లో ఆర్‌ఐఈను అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యా వ్యవస్థలో కాలానుగుణంగా చోటు చేసుకుంటున్న మార్పులు, సవాళ్లను అధిగమించేందుకు ఆర్‌ఐఈ కృషి చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం– 2014లో పొందుపరచిన విధంగా రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలతోపాటు ఉంది. ఇప్పటికే 12 జాతీయ విద్యా సంస్థలను మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రకటించింది. ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌ఎడ్యుకేషన్, రీసెర్చ్ (ఐఐఎఈఆర్), ఇండియాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాటజీ (ఎన్‌ఐటీ), నేషనల్ ఇన్‌స్టిట్యూబ్ ఆఫ్ డిజైన్, ఇండియాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ (ఐఐఎం), గిరిజన విశ్వ విద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాటజీ తదితర సంస్థలను కేటాయించిన విషయం తెలిసిందే. తాజాగా నెల్లూరులో ఏర్పాటు చేయనున్న ఆర్‌ఐఈతో మూడు జాతీయ సంస్థలు ఈ జిల్లా మణిహారంలో చేరినట్లవుతుంది. నెల్లూరుకు సమీపంలో నేషనల్ ఆన్‌స్టిట్యూబ్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఈఎస్ఎస్ఓ)–ఎన్‌ఐఓటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, ట్రావెల్ మేనేజిమెంట్ (ఐఐటీటీఎం) సంస్థలు ఇప్పటికే మంజూరయ్యాయి. ప్రస్తుతం దేశంలో పాఠశాల విద్యతో పాటు ఉపాధ్యాయ విద్యను అభివృద్ధి చేయడం, బలోపేతం చేసేందుకు అవసరమైన శిక్షణ ఆర్‌ఐఈలో అందచేస్తారు. అలాగే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు విద్యను బోధించేవారికి ఆయా అవసరాలైన ప్రి–సర్వీస్, ఇన్‌ర్వీస్ విద్యలో మెలకువలు నేర్పుతారు. స్థానిక ప్రాంతీయ విద్యా పరమైన విధానాలే కాకుండా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాల అమలుకు సహాయసహకారాలను అందించేందుకు ఉపకరిస్తుంది. ఇక్కడ పలు కోర్సులకు సంబంధించిన విద్యాబోధన చేస్తారు. పరిశోధన అభివృద్ధికి అవసరమైన అత్యాధుని సౌకర్యాలతో కూడిన ల్యాబొరెటరీ సదుపాయాలను కూడా కలుగచేస్తారు.ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు తమ రాష్ట్రాల్లోని స్థానిక సిలబస్‌తోపాటు జాతీయ సిలబస్‌ను బోధిస్తారు. కేంద్రప్రభుత్వంలోని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్‌సీఈఆర్‌టీ ఈ సంస్థలను పర్యవేక్షిస్తుంది. ప్రస్తుతం మన దేశంలో అజ్మీర్ రాజస్థాన్), భోపాల్ (మధ్యప్రదేశ్), భువనేశ్వర్ (ఒడిశా), షిల్లాంగ్ (మేఘాలయ), మైసూరు (కర్ణాటక)లో ఈ సంస్థలున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ నెల్లూరులో ఏర్పాటు చేసే సంస్థతో వీటి సంఖ్య ఆరుకు చేరుతుంది. అలాగే దక్షిణాదిలో రెండు సంస్థలు ఏర్పాటు చేసినట్లతుంది. ప్రస్తుతం దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలతోపాటు పాండిచ్చేరి, లక్షదీవులకు మైసూరులోని ఆర్‌ఐఈ కేంద్రంగా వ్యవహరిస్తోంది. నెల్లూరులో ఆర్‌ఐఈ పరిధిలో ఆంధ్ర, తెలంగాణా, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్‌దీవులను చేర్చనున్నారు.

**అందుబాటులో ఉండే కోర్సులు**

రీజనల్ ఇన్‌స్టిట్యూబ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంస్థలో పలు కోర్సులు అందుబాబులో ఉంటాయి. ఒక సంవత్సరం మొదలుకొని నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులు వరకూ ఇక్కడ అభ్యసించేందుకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా బీఎస్సీ బీఈడీ, బీఏ బీఈడీలలో నాలుగేళ్ల ఇంటిగ్రేడ్ కోర్సులు, ఎంఈడీ, బీఈడీ (సెకండరీ)లో రెండేళ్ల కోర్సులు, ఎంఫిల్ ఇన్ ఎడ్యుకేషన్, లైఫ్ సైన్సెస్, మేథమెటిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లలో ఎంఎస్సీ ఈడీ కోర్సు నేర్చుకోవచ్చు. అలాగే ఎన్‌సీఈఆర్‌టీ సర్టిఫికెట్ ఏడాది కోర్సు అయిన ఇంటర్నేషనల్ డిప్లమా ఇన్ గైడెన్స్, కౌన్సిలింగ్ (ఐడీజీసీ), ఎడ్యుకేషన్‌లో ప్రీ–పీహెచ్‌డీ కోర్సు (ఒక సెమిస్టర్) తదితర కోర్సులను ఈ సంస్థ ఆఫర్ చేస్తోంది. నెల్లూరు ఆర్‌ఐఈ రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగున ఉన్న తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలకు కేంద్రంగా వ్యవహరించనున్నందున ఈ ప్రాంతాలకు అవసరమైన కోర్సులను అందుబాబులోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు విద్యారంగానికి చెందిన నిపుణులు పేర్కొంటున్నారు. దక్షిణాదిలో ఇనాళ్లు మైసూరు కేంద్రం ఒక్కటే ఉండడంతో ఎంతో వ్యయ ప్రయాసలతో కోర్సును చేయాల్సి వచ్చేదని, నెల్లూరులో నూతనంగా ఏర్పాటు చేసే ఆర్‌ఐఈతో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, పుదుచ్చేరికి చెందిన అభ్యర్థులకు ఎంతో సౌలభ్యంగా ఉండగలదన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ కేంద్ర ఏర్పాటుకు అవసరమైన నిధులను కేంద్రప్రభ్వుత్వం వెంటనే సమకూర్చి వీలైనంత త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## స్వతంత్ర దర్యాప్తుపై సిగ్గెందుకు ?



**న్యూఢిల్లీ :** ప్రధాని మోడీకి ముడుపులందాయన్న విషయంపై కాంగ్రెస్ దూకుడు పెంచింది. సహారా– బిర్లా డైరీల్లో ప్రకటించిన ముడుపులపై స్వతంత్ర దర్యాప్తుకు అనుమతించకూండా ఎందుకు సిగ్గుపడుతున్నారని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ ప్రశ్నించారు. షీలా దీక్షిత్‌కు కూడా దీనిలో భాగస్వామ్యం ఉందన్న విమర్శిలపై స్పందిస్తూ ముడుపుల విషయంలో అధికారిక పత్రాలను సమర్పించాలని ఆమె కోరారు. వివాదాల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారానికి ఆమె దూరంగా ఉన్నారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థి తెలిపారు. సహారా డైరీల్లో అనేక మంది రాజకీయ నాయకుల పేర్లతోపాటు షీలాదీక్షిత్ పేరు కూడా ఉందనడాన్ని ఆమె ఖండించారు.

## ఉత్తరాది గజగజ



**చండీఘర్ /రాజస్థాన్ :** చలిగాలులకు ఉత్తరాది వణుకుతోంది. చండీఘర్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. పంజాబ్, హర్యానాలో మంచు కారణంగా రోడ్డు, రవాణా మార్గాల్లో రాకపోకలు స్తంభించాయి. ఈ రెండు ప్రాంతాల్లో 9.2 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ విభాగ అధికారులు తెలిపారు. హర్యానాలోని నార్నాల్‌లో 3 డిగ్రీల సెల్సియస్, అంబాలాలో 8.2,హిసార్‌లో 4.6 కర్నాల్‌లో 6.4, అమృతసర్‌లో 5.4 లూథియానాలో 6.8, పాటియాలాలో 7.6 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపారు. రాజస్థాన్‌లోని రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోయాయి. రాజస్థాన్ శ్రీగంగానగర్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు 3.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. చురులో 4.4 మౌంట్ అబూలలో 4, సికర్‌లో 4.5, అల్వార్‌లో 5.6 వనస్థలిలో 5.9, దబక్‌లో 6.8. పిలనీలో 7.3 జైపూర్‌లో 9.3, కోటలో 10.6 బర్మర్‌లో 11.8, జైసల్మీర్‌లో 121.1 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది మంచు వల్ల జమ్మూతవి–అజ్మీర్, అజ్మీర్–జమ్మూతవి ఎక్స్‌ప్రెస్, అలహాబాద్– జైపూర్ ఎక్స్‌ప్రెస్, హౌరా–జోథ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లను నిలిపివేసినట్లు వాయువ్య రైల్వే విభాగం ప్రతినిధి తెలిపారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**తాడికొండ ఐసీడీఎస్ సీవో శ్రీదేవి**

**తుళ్ళూరు :** తుళ్ళూరు మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు ఈనెల 30లోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని తాడికొండ ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి తెలిపారు. తుళ్ళూరు మండలంలోని వెంకటపాలెం అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఓసీ జనరల్‌కు, మందడం అంగన్‌వాడీ పోస్ట్ జనరల్‌కు కేటాయించామని చెప్పారు. 21 నుంచి 35 లోపు వయస్సు ఉండి, పదో తరగతి ఉత్తీర్ణులైన మహిళలు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు తప్పనిసరిగా స్థానికులై ఉండాలని చెప్పారు. పూర్తి వివరాలకు స్థానిక సూపర్‌వైజర్ లేదా తాడికొండ సీడీపీవో కార్యాలయంలో సంప్రదించాలని ఆమె

## ఏపీఎన్ఆర్టీ సొసైటీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్**

**తుళ్ళూరు :** ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్స్ సొసైటీ ఆధ్వర్యంలో తుళ్ళూరు ఎడ్యుకేషన్ సొసైటీ ఆవరణలో, జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్యహించారు. విదేశాల నుంచి వచ్చిన వైద్యులతోపాటు విజయవాడ, గుంటూరు పట్టణాలలో ఉన్న ప్రముఖ కార్పొరేట్ వైద్యులు రోగులకు ఉచిత వైద్యసేవలు అందించారు. ఈ వైద్యశిబిరాలను స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. ఏపీఎన్ఆర్టీ సీఈవో, సీఎం అడ్వైజర్ డాక్టర్ రవి వేమూరు, ఏపీ వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ దుర్గాప్రసాద్, ఏపీఎన్ఆర్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశవిదేశాలలో ఉన్న తెలుగువారు రాజధాని ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఏపీఎన్ఆర్టీ సీఈవో రవి వేమూరు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని వైద్యశిబిరాలు నిర్యహిస్తామన్నారు. ఇప్పటి వరకు కళ్లు, ఈఎన్‌టీ చక్కెరవ్యాధి,చర్మ, ఉదరకోశ సమస్యలు ఉన్నవారికి ఈ శిబిరంలో నిపుణులైన వైద్యుల ద్వారా వైద్యపరీక్షలు నిర్యహించామని చెప్పారు. మునుముందు ఏర్పాటు చేసే వైద్యశిబిరాలలో గుండె, ఊపిరితిత్తులు, ఆర్థో నిపుణులను కూడా రప్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ వైద్యవిధానపరిషత్ కమిషనర్ డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాజధాని ప్రాంత ప్రజలకు వైద్యశిబిరాల ద్వారా మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్‌తోపాటు, ఎంపీపీ వడ్లమూడి పద్మలత, జేడ్పీటీసీ నరేంద్రబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు.వైద్యులు రోగులకు వైద్యపరీక్షలు నిర్యహించి మందులు పంపిణీ చేశారు.

## అమరావతిలో బౌద్ధుల సందడి

**రాజధాని ప్రతినిధి–అమరావతి :** ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన అమరావతిలో కాశ్మీర్‌కు చెందిన బౌద్ధులు సందడి చేశారు. సుమారు వంద మంది బౌద్ధులు బంధుమిత్ర సమేతంగా ఇక్కడికి విచ్చేసి బుద్ధుడి అవశేషాలు భద్రపరచిన మహాస్థూపాన్ని సందర్శించారు. వేకువ జామునే స్థూపం వద్ద పూలు, పండ్లు ఉంచి కొవ్వొత్తులు వెలిగించారు.తమ సంప్రదాయ పద్ధతిలో ప్రార్థన చేశారు. అనంతరం నూతన మ్యూజియంలోని శిల్పాలను తిలకించారు. ధ్యానబుద్ధ ప్రాజెక్టును సందర్శించారు.

# పిల్లల్ని బడికి పంపితేనే...

**స్థానిక ఎన్నికల్లో పోటీకి అర్హులు నిబంధనలకు ఎన్‌పీసీఆర్ సిఫార్సు**

**న్యూఢిల్లీ :** పిల్లలను బడికి పంపించని రాజకీయ నాయకులకు పిడుగులాంటి వార్తా పిల్లలను కనుకబడికి పంపించకపోతే ఎన్నికలలో పోటీచేసే అవకాశం కోల్పోతారు. తమ పిల్లలను బడికి పంపించనివారిని స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్ ఎన్నికలలో పోటీచేసేందుకు అనర్హులని చేయాలని బాలల హక్కులకు సంబంధించిన బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమీషన్ (ఎన్‌సీపీసీఆర్) అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. కమిషన్ చేసిన సిఫార్సుల ప్రకారం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి తమ పిల్లలు బడిలో చేరారని, నిరంతరాయంగా హాజరు ఉంటోందన్న సర్టిఫికెట్‌ను అభ్యర్థులు తప్పనిసరిగా అందజేయాలి. ఈ నిబంధన 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన పిల్లలు కలిగిన అభ్యర్థులకు మాత్రమే ఈ సిఫార్సు వర్తిస్తుంది.

"స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్ ఎన్నికలకు నిబంధనలను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాం. ఎన్నికలలో పోటీచేయాలని కోరుకున్న వారు మా పిల్లలు బడికి వెళుతున్నారన్న సర్టిఫికెట్‌ను జతచేయాలి. తమ పిల్లలు బడికి వెళుతున్నారని, రోజూ హాజరు ఉంటోందని సర్టిఫికెట్‌ను అందజేయాల్సి ఉంది. ఈ విధంగా సర్టిఫికెట్‌ను ఇవ్వటంలో ఎవరైనా విఫలమైతే, అప్పుడు ఆమె/ఆయన ఎన్నికలలో పోటీ చేయటానికి అర్హులు కాదు" అని ఎన్‌సీపీసీఆర్ ఆర్‌టీఈ, విద్య సభ్యులు ప్రియాంక్ కనూంగ్ తెలిపారు. రాజ్యాంగం 86వ సవరణ ద్వారా ఇలా చేయాలని కూడా ఆయన సూచించారు. అధీకరణ 21ఏలో దీనిని చేర్చారని, అందరికీ విద్యా చట్టం, 2009 ప్రకారం విద్య ప్రాథమిక హక్కుని చెప్పారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు సమాజానికి స్ఫూర్తిదాతలని పిల్లలను బడికి పంపేవిధంగా చైతన్యం కల్పించి "నూతన మైలురాయి"ని అందుకోవాలని ఎన్‌సీపీసీఆర్ అధికారి కోరారు. ఈ చర్య ద్వారా రాష్ట్రంలోని పాఠశాలల పనితీరు కూడా ప్రజాప్రతినిధులకు తెలుస్తుందని చెప్పారు. మధ్యలో బడికి మానివేసిన పిల్లలను తిరిగి బడికి పంపించేందుకు తీసుకునే చర్యలపై ఎన్‌సీపీసీఆర్ రూపొందించిన సిఫార్సులలో భాగంగా ఈ సూచన చేశారు. ఈ నివేదికను మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ అడ్వైజరీ బోర్డుఆఫ్ ఎడ్యుకేషన్ (సీఏబీఈ) ఉపసంఘం ముందు ఉంచుతారు.

# స్వైపింగ్ మిషన్లు ఎక్కడ ?

- దరఖాస్తు చేసుకున్నా అందుబాటులోకి రాని వైనం
- ఆందోళనలో వ్యాపారులు



**రాజధాని,ప్రతినిధి–పాతగుంటూరు :** పెద్ద నోట్లు రద్దు చేశారు...నగదు రహిత లావాదేవీలు జరపాలంటున్నారు... విస్తృత ప్రచారం కూడా చేస్తున్నారు.....కానీ, స్వైపింగ్ మిషన్లు ఏవీ అంటూ వ్యాపారవర్గాల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పెద్దనోట్లు రద్దు చేశాక ప్రజలను నగదు రహిత లావాదేవీల వైపు ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమేరకు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. అయితే వ్యాపార వర్గాలకు స్వైపింగ్ మిషన్లను అందిచడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారు.


కేంద్రప్రభుత్వం రూ.500,1000 నోట్లను రద్దుచేశాక ప్రజల తీవ్ర ఇక్కుట్లకు గురవుతున్నారు. ఓ వైపు బ్యాంకుల్లో నగదు పూర్తి స్థాయిలో అందుబాబులో లేకపోవడంతో ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోయింది. దీంతో వ్యాపారాలు పూర్తిగా మందగించాయి. ఈ తరుణంతోనే నగదు రహిత లావాదేవీలు నిర్యహించాలని ప్రభుత్వం వ్యాపారులపై ఒత్తిడి పెంచింది. అన్ని శాఖలకు సంబంధించి అవగాహన సదస్సులు ఏర్పాటుచేసింది. జనవరి ఒకటి నాటికి ఈ పోస్ విధానం అమలులోకి రావాలని ఆదేశించింది. దీంతో కష్టమైనా నష్టమైనా స్వైపింగ్ విధానంతో వ్యాపారాలు నిర్యహించేందుకు సిద్దమైన వ్యాపారులు బ్యాంకులలో దరఖాస్తు చేసుకున్నారు. రోజులు గడుస్తున్నా మిషన్లను అందించలేని పరిస్థితిలో బ్యాంకులు ఉన్నాయని వారు అంటున్నారు. ప్రభుత్వం సంస్థ ఆర్టీసీ గుంటూరు రీజియన్‌లోనే స్వైపింగ్ మిషన్లు లేకపోవడంతో చిల్లర సమస్య కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే స్వైపింగ్ మిషన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు.

**దరఖాస్తు చేసినా అందలేదు**

స్వైపింగ్ మిషన్ కోసం దరఖాస్తు చేసి రోజులు గడుస్తున్నా నేటికీ అందలేదు. చిల్లర లేని కారణంగా వ్యాపారాలు నిర్యహించలేకపోతున్నాను. ప్రభుత్వం వెంటనే స్పందించి స్వైపింగ్ మిషన్లు అందుబాటులోకి తీసుకురావాలి.

## సివిల్ సర్వీస్ శిక్షణ సీట్లు 700కి పెంపు

**మంత్రి రావెల కిషోర్‌బాబు**



**రాజధాని ప్రతినిధి–విజయవాడ :** ఎస్సీవర్గాల్లోని విద్యార్థనీ, విద్యార్థులకు జాతీయ స్థాయిలో సివిల్ సర్వీసెస్ పరీక్షలకై శిక్షణ అందించే ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం సీట్లను 700కి పెంచుతూ జీవో 119 విడుదల చేసినట్లు మంత్రి రావెల కిషోర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఈ పథకం కింద 350 మందికి మాత్రమే శిక్షణ ఇచ్చేవారని, ఇప్పుడు దానిని రెట్టింపు చేశారని తెలిపారు. పరిపాలనా రంగంలో ఉన్నత ఉద్యోగాలైన ఐఏఎస్, ఐపీఎస్‌ల సాధనలో ఎస్సీ వర్గాలను ప్రోత్సహిం చేందుకు ప్రభుత్వం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ప్రవేశ పెట్టిందన్నారు. కాకినాడ జేఎన్‌టీ యూ ఆధ్వర్యంలో కామన్ సెలక్షన్ కమీటీ పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తుందన్నారు. వీరికి రాష్ట్రంలో పేరొందిన 5 కోచింగ్ సెంటర్లలో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని విద్యార్థినీ, విద్యార్థులంతా సద్వినియోగం చేసుకొని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

## మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చేది టీడీపీనే

**వ్యవసాయశాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు**



**ఫిరంగిపురం :** మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చేది ఒక్క టీడీపీయేనని వ్యవసాయశాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఫిరంగిపురంలోని మార్కెట్ యార్డులో నూతన పాలకవర్గం సభ్యుల ప్రయాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్యహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పుల్లారావు పాలకవర్గ సభ్యులచే ప్రయాణ స్వీకారం చేయించారు. యార్డు చైర్మన్‌గా షేక్ మహమ్మద్ యాకూబ్, వైస్ చైర్మన్‌గా ఎం. రామారావు మిగిలిన వారు డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసే వారిని తమ పార్టీ గుర్తిస్తుందని చెప్పారు. ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ సమస్యలు ఎదురైనా మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చి చైర్మన్ పదవిని ఇవ్వగలినామని తెలిపారు. యార్డు చైర్మన్ యాకూబ్ మాట్లాడుతూ తనపై పార్టీ పెద్దలు ఉంచిన నమ్మకానికి అనుగుణంగా యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని చేప్పారు. కాపు సంఘం చైర్మన్ వై.రామాంజనేయులు, ఎమ్మెల్సీ షరీఫ్, మైనార్టీ సెల్ చైర్మన్ హిదాయత్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో దాసరి రాజామాష్టారు, తాడికొండ యార్డు చైర్మన్ బెల్లంకొండ నరసింహారావు, ఎంపీపీ సుశీల, మేడి కొండూరు జెడ్పీటీసీ సాంబశివరావు, మాజీ జెడ్పీటీసీ శివన్నారాయణ, బాపూజీరెడ్డి, ప్రభాకరరావు, సర్పంచ్ వసుంధరాదేవి, హనుమంతరావు పాల్గొన్నారు.







న్యూ ఇయర్ గ్రీటింగ్స్–ఎన్ఆర్ఐ ఫ్రెండ్స్


నవీన్ దేశాయ్ (ఫిలడెల్ఫియా) | ఫారుక్ (కాలిఫోర్నియా) | కె. వాసు (హ్యూస్టన్)








నిజానికి కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా 2016కు సంబంధించిన క్రీడలు, సినిమాలపై సమీక్షలు రాయవలసి ఉంది, అయితే సమయాభావం, ఆ రెండు విభాగాల్లో నిష్ణాతులైన జర్నలిస్టుల కొరత వల్ల రాజధాని వార్తల్లో వాటిని ప్రచురించలేకపోతున్నామని వ్యధ చెందుతున్న సమయంలో “దంగల్ ” గురించి రాయడం, అటు సినిమాలను, ఇటు క్రీడలను గురించి సమగ్రంగా చర్చించడమే అవుతుందని భావిస్తున్నాం...ఎందుకంటే స్ఫూర్తినిచ్చే సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి కాబట్టి.



# ఈ ఏటి మేటి చిత్రం“దంగల్”

ఏడాది చివరిలో వచ్చినా ప్రజల మనస్సులో చెరగని ముద్రవేసిన సినిమా “దంగల్” ద్రోణాచార్య అవార్డు విజేత మహావీర్‌సింగ్ ఫోగాట్ తన వారసత్వమైన రెజ్లింగ్‌ను కూతుర్లకు అందించడమే ఈ చిత్ర కథాంశం. మహావీర్ సింగ్ ఫోగాట్ రెజ్లింగ్‌లో జాతీయ స్థాయి క్రీడాకారుడిగా గెలుపొందినప్పటికీ ఆర్థిక స్థితి కారణంగా చిన్న ఉద్యోగంతో సరిపెట్టుకోవలసి వస్తుంది. ఒలంపిక్స్‌లో రెజ్లింగ్‌లో భారత్‌కు స్వర్ణం అందించాలన్నది ఆయన ధ్యేయాన్ని తన కుమారుడి ద్వారా నెరవేర్చుకోవాలనుకుంటాడు. అయితే అతనికి నలుగురూ కూతుర్లే పుట్టడంతో ఆయన నిరాశ చెందుతాడు. అయితే స్కూల్లో జరిగే ఒక పరిణామంతో కూతుర్లు కూడా తక్కువ వారు కాదని అర్థం అవుతుంది మహావీర్‌కు దాంతో అతని లక్ష్యాన్ని ఎలా చేరుకుంటాడో ఈ సినిమాలో చూడొచ్చు. మహావీర్‌సింగ్‌గా అమిర్ ఖాన్ ఈ పాత్రలో ఒదిగి పోయారు. ఆడపిల్లల తండ్రిగా, కోచ్‌గా తన ఆయన సహజంగా నటించారు. కూతుర్ల మానసిక పరిస్థితి, సామాజిక వ్యతిరేకత వాటిని అధిగమించడంలో పట్టుదలను ఈ చిత్రంలో చూడవచ్చు. ఒక్కసారి గెలుపు రుచి చూసిన తర్వాత మొదటి కూతురు గీతా ఫోగట్‌కు లభించిన నీరాజనాలు అత్యంత సహజంగా చిత్రీకరించారు. ఎక్కడా కార్లు, డబ్బు, డాబుసరితనం కనిపించలేదు. క్రీడా సమాఖ్యలు ఎలా ఉన్నాయో కూడా సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపారు. తల్లిదండ్రులు బిడ్డలకు కేవలం డబ్బులిస్తే చాలదు, వారికి సమయం కేటాయించాలని చెబుతుంది ఈ చిత్రం...అనుక్షణం వారి కేరీర్‌కోసం తండ్రిపడ్డ తపనే ఈ సినిమా. నిజానికి ఇలాంటి తండ్రులుంటే ప్రతి కూతురూ ఒక యోధురాలే... ఇలాంటి కూతుర్లున్న తండ్రులు కూడా ధన్యులే.. ఇది మంచి సినిమానే కాదు.. సాంఘిక దురాచారాలపై ఎక్కుపెట్టిన బాణంగా కూడా తీసుకోవచ్చు. ఆడబిడ్డ అనగానే ‘అక్కడి బిడ్డేనని ఇక్కడ కాదని’ చాలా మందికి ఉన్న దురభిప్రాయాన్ని త్రుంచి వేసి, భ్రూణహత్యలను నివారించే సినిమా. రెజ్లింగ్ గురించి తెలయని వారికి కూడా అర్థమయ్యే రీతిలో సినిమాను తీశారు దర్శక నిర్మాతలు. క్రీడాంశాలతో ఎన్నో సినిమాలు వచ్చినప్పటికీ దంగల్ వాటిలో ప్రత్యేకమైనదనే చెప్పాలి. క్లైయిమాక్స్ కొంచెం సినిమాటిక్స్‌గా అనిపించినా చివరిలో జాతీయ గీతం ఆలపించడం థియేటర్లలోని ప్రతి ప్రేక్షకుడి హృదయాన్ని తాకిందనడంలో సందేహం లేదు. దంగల్ రూ. 300 కోట్లు వసూళ్లు చేయడం పెద్ద విశేషం కాదు.

మహిళలు సబలులుగా రియో ఒలంపిక్స్‌లో పీవీ సింధూ బాట్‌మింటన్‌లో రజతపతకం, సాక్షిమాలిక్ రెజ్లింగ్‌లో కాంస్యపతకం, దీపాకర్మాకర్ ప్రొడునొవా వాల్ట్‌లో తృటిలో పతకం చేజార్చుకున్నప్పటికీ ఈ ఏడాది అందరి హృదయాలను గెలుచుకున్న విషయం తెలిసిందే.

హర్యానాకు చెందిన మహావీర్ సింగ్‌కు నలుగురు కూతుర్లు. గీతా, బబిత, రీతూ, సంగీత. గీతా : 55 కేజీల విభాగంలో 2010లో జరిగిన కామన్‌వెల్త్ దేశాల క్రీడల్లో మొదటి సారిగా మహిళా విభాగంలో బంగారు పతకాన్ని సాధించారు. ఆమె సోదరి బబిత కుమారి 2012 ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్ షిప్‌లో కాంస్య పతకం,2014లో కామన్‌వెల్త్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించింది. మహావీర్ ఆధ్వర్యంలో బంధువుల పిల్లలు వినేష్, ప్రియాంకలు కూడా భారతీయులు గర్వించే స్థాయిలో రాణిస్తున్నారు. వినేష్ 2014 కామన్ వెల్త్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించింది.

-అఫ్జల్‌ఖాన్
(ఎన్‌ఆర్‌ఐ)

## విజయ బ్యాంకు వద్ద ఖాతాదారులు ధర్నా

**మేడికొండూరు :** మండలంలోని పాలడుగు గ్రామంలో విజయా బ్యాంకు వద్ద ఆశాఖకు చెందిన ఖాతాదారులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం వారానికి రూ.24వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆశాఖకు చెందిన మేనేజర్ చిలకా ప్రకాశరావు మాట్లాడుతూ వారానికి 24 వేలు రూపాయలు ఇచ్చే విధంగ కృషి చేస్తానని ఆయన అన్నారు. డిజిటల్ లావాదేవీలపై ఖాతాధారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీని వలన కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. పైనుండి డబ్బులు ఎక్కువ రాకపోవడం వలనే సమస్య తలెత్తుతుందని ప్రకాశరావు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

**జేసీ గంధం చంద్రుడు**

**రాజధాని ప్రతినిధి-మచిలీపట్నం :** యానాదులు ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకోవటంలో వెనుకబాటు తనాన్ని విడనాడాలని జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు తెలిపారు. కృష్ణాజిల్లా గిరిజనాభివృద్ధి సంస్థ సహకారంతో జిల్లా యానాది ఐక్యసంఘం వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో ముఖాముఖి సమావేశం జిల్లా పరిషత్ సమావేశపు హాలులో నిర్వహించింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్రడు మాట్లాడుతూ యానాదులకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహనా సదస్సును ఈ సంవత్సరం మార్చి నెలలో నిర్వహించామని ఈ సదస్సుకు వచ్చిన తర్వాత వారిలో కొంత ఎకౌంట్ తప్పని సరికావటంతో ఆధార్ లేనివారు వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి మండలం లోను శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశామని, బ్యాంక్ ఏకౌంట్ తెరవడానికి బ్యాంకుకు వెళ్ల వలసిన లేదని తెలిపారు.

తక్కువ కులం అనే భావన విడనాడాలని అందరూ సమానమని, మత్స్య మిత్ర గ్రూపులుగా ఏర్పాటు కావాలని అన్నారు. ఈ గ్రూపులకు మత్స్య శాఖ ద్వారా 272 మందికి వలలు, సైకిళ్ళు, పరికరాలు, ఐస్ బాక్సులు, పడవలు మంజూరు చేశామని, త్వరలో పంపిణీ చేస్తామన్నారు. ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద గిరిజనులలో అర్హులందరికీ గృహాలు మంజూరు చేయాలని వారి కాలనీలకు వెళ్ళి పథకం గురించి వివరించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ కనెక్షన్ లేనివారికి విద్యుత్ కనెక్షన్, గ్యాస్ లేనివారికి గ్యాస్, రేషన్ కార్డులు , ఓటరు కార్డులు మంజూరు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర యానాది సమాఖ్య అధ్యక్షులు గందళ్ళ శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల మంది యానాదులు ఉన్నారని ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకోవటంలో వెనుకబాటు తనం పోగొట్టి వారి జీవితాలలో వెలుగు నింపటానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలన్నారు. నెల్లూరుకు చెందిన ఏఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ ఈడీ ఎన్‌కె.బషీర్ మాట్లాడుతూ బందరు డివిజన్‌లోని బందరు, బంటుమిల్లి, కృత్తివెన్ను, నాగాయలంక కోడూరు, పెవన మండలాల్లో యానాదుల జనాభా వుందని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వారు పొందే విధంగా కృషి చేయాలన్నారు. కృష్ణాజిల్లా యానాద సమాఖ్య అధ్యక్షులు సవరం శ్రీరాములు, ఆత్మ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వైఎల్. జయారాజ్ యానాదుల సమస్యలు వివరించారు. ఈ సమావేశంలో ఆర్‌డీవో సాయిబాబా, గృహనిర్మాణ పీడీ శరత్ బాబు, మత్స్య శాఖ డీడీ కోటేశ్వరరావు, విద్యుత్ తదితర శాఖల ప్రభుత్వ అధికారులు గిరిజనులకు అమలు చేస్తున్న పథకాల వివరించారు. యాకసిరి కృష్ణయ్య మండల తహసీల్దారులు తదితరు పాల్గొన్నారు.

## ఎవరెస్టు అధిరోహణకు సందీప్‌కుమార్

**రాజధాని ప్రతినిధి- మచిలీపట్నం :** పెదయాదర విద్యార్థి గుర్రం సందీప్‌కుమార్ ఎవరెస్టు అధిరోపణ బృందంలో ఎంపిక కావడం పై రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. బందరు మండలం పెదయాదర గ్రామానికి చెందిన బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థి గుర్రం సందీప్ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ద్వారా నిర్వమించిన ఎంపికలో ఎవరెస్టు అధిరోపణ బృందంలో సభ్యుడిగా ఎంపిక కాగా మంత్రిని. కలసి వివరించగా మంత్రి, పార్లమెంటు సభ్యులు అభినందించారు. 3 దశల్లో జరిగిన ఎంపికలో సఫలీకృతం అయ్యానని, ఆఖరు దశ శిక్షణ జనవరి నెలలో జమ్ము కాశ్మీర్ రాష్ట్రం లడఖ్‌లో జరగనున్నదని, ఈ శిక్షణలో కూడా సఫలీకృతం కాగలనున్న విశ్వాసాన్ని సందీప్ కుమార్ వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రాష్ట్రంలో మొదటిసారి ఎంపికలు జరిగాయని, దక్షిణభాతరదేశంలో తొలిసారి ఎవరెస్టు అధిరోహించిన శేఖర్‌బాబు నేతృత్వంలో శిక్షణ పొందినట్లు సందీప్ కుమార్ తెలిపారు.

## ట్రంప్ ఛారిటబుల్ ఫౌండేషన్ రద్దు

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తాను నిర్వహిస్తున్న ఛారిటబుల్ ఫౌండేషన్‌ని రద్దు చేయాలని తలపెట్టారు. ఈ ట్రస్టుపై ఆరోపణలు వెలువెత్తటంపై ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. వివాదాలనుంచి దూరంగా ఉండేందుకే ఈ ఫౌండేషన్‌ను రద్దు చేయాలని భావిస్తున్నట్టుగా ఆయన తెలిపారు. ఫౌండేషన్‌ను మూసివేయటానికి న్యూయర్క్ అటార్నీ జనరల్ కార్యాలయం అనుమతి అవసరమౌతుంది. ఎందుకంటే ప్రస్తుతం ఈ ఫౌండేషన్‌పైన వచ్చిన ఆరోపణలను అటార్నీ జనరల్ దర్యాప్తు జరుపుతున్నారు. రద్దు చేయాలన్న నిర్ణయాన్ని ట్రంప్ ప్రకటించారు. అయితే ముందుగా ఈ వార్తను న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రచురించింది. అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో ఈ ఫౌండేషన్‌పైన పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఫౌండేషన్‌కు సంబంధించిన 2,58,000 డాలర్లను ట్రంప్ వాడుకున్నట్టుగా ఆరోపణలున్నాయి. గతంలోను ఆయన ఫౌండేషన్‌కు చెందిన నిధులను దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలున్నాయి. ట్రంప్‌కు చాలాకాలంగా మద్దతుగా నిలిచిన ఫ్లోరిడా అటార్నీ జనరల్ పామ్‌బొండీకి ఫౌండేషన్ తరపున విరాళం ఇచ్చినట్టుగా కూడా ఆరోపణలున్నాయి. ఈ విరాళంపైన ట్రంప్ 2500 డాలర్ల పన్నును కూడా చెల్లించినట్టు తెలుస్తోంది. 2008 నుంచి ట్రంప్ తాను ఏర్పాటు చేసిన ఫౌండేషన్‌కి ఎలాంటి విరాళాలు అందజేయలేదని కూడా తెలుస్తోంది. ట్రంప్ రియల్ ఎస్టేట్ వ్యాపారంపైన కూడా పలు ఆరోపణలున్నాయి.

# మందకొడిగా ప్రజాసాధికార సర్వే

## 82 శాతం పూర్తి

**రాజధాని ప్రతినిధి- గుంటూరు :** గుంటూరు జిల్లాలో ప్రజాసాధికార సర్వే నత్తనడకన సాగుతుంది. దీనివలన ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏడునెలల క్రితం ప్రజాసాధికార సర్వే జిల్లాలో ఆరంభమైంది. అప్పట్లో నలభైరోజులలో సర్వేపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అయితే నలభైరోజులు ముగిసిపోయింది. తర్వాత మరో ఆరునెలలు గడిసిపోయాయి. కానీ ఇప్పటివరకు ప్రజాసాధికారసర్వే నూరుశాతం పూర్తికాలేదు. గుంటూరు జిల్లాలో 51 లక్షలమంది జనాభా ఉండగా ఇప్పటివరకు 41.74 లక్షలమందిని సర్వే చేశారు. దీంతో కేవలం 82శాతం సర్వే పూర్తిఅయ్యింది. మరో 18 శాతం మందిని సర్వే చేసి వారి వివరాలను ట్యాబ్‌లలో సంక్షిప్తం చేయాల్సిఉంది. జిల్లాలో 57 మండలాలు ఉండగా దీనిలో అచ్చంపేట, బెల్లంకొండ, భట్టిప్రోలు, కారెంపూడి, పెదకూరపాడు, ఫిరంగిపురం, రాజుపాలెం, తాడికొండ, తుళ్ళూరు. మండలాలలో 90 శాతానికి పైగా పల్స్ సర్వే పూర్తి చేసుకుంది దీని వలన ఈమండలాలు జిల్లాలో అగ్రస్థానంలో ఉన్నాయి. మరో పదిరోజులలో ఈ మండలాలలో నూరు శాతం సర్వే పూర్తి అవుతుందని అధికారులు అంటున్నారు. అలాగే అమరావతి, అమర్తలూరు, చెరుకుపల్లి దాచేపల్లి, దుగ్గిరాల, దుర్గి, గురజాల కాకమాను, కర్లపాలెం, కొల్లిపొర, కొల్లూరు, క్రోసూరు, మాచవరం, మేడికొండూరు, ముప్పళ్ళ, నాగారం, పెదకాకాని, పెదనందిపాడు, ప్రత్తిపాడు, రెంటచింతల, సత్తెనపల్లి, తాడేపల్లి, వట్టిచెరుకూరు, వెల్దుర్తి, వేమూరు, వినుకొండ



మండలాలలో 85 శాతానికి పైగా సర్వే పూర్తి అయ్యింది. ఈమండలాలలో మరో 15 శాతం వరకు సర్వే పూర్తికావాల్సిఉంది. దీంతో ఎన్యూమరేటర్లు సర్వేలో నిమగ్నమైనారు. ప్రధానంగా జిల్లాలో ఉన్న బాపట్ల, బొల్లాపల్లి చేబ్రోలు, ఈడ్పుల పాడు, గుంటూరు, ఈపూరు, మాచర్ల, మంగళగిరి, నరసరావుపేట,నకరికల్లు, నిజామపట్నం, న్యూజెండ్ల, పిడుగురాళ్లు, పిట్టవానిపాలెం, పొన్నూరు. రేపల్లే, రొంపిచర్ల, తెనాలి మండలాలు సర్వేలో బాగా వెనుకబడ్డాయి. వీటిలో కొన్ని మండలాలు 75 శాతం కూడా సర్వే చేయలేకపోయాయి. దీంతో ఈమండలాలలో ఎక్కువగా సర్వే చేయాల్సిఉంటుంది.

**ఎన్యూమరేటర్ల తప్పిదాల వలనే జాప్యం**

జిల్లాలో ప్రజాసాధికార సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు చేస్తున్న చిన్నపాటి తప్పిదాల వలనే సర్వేలో జాప్యం జరుగుతున్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా సర్వే చేసే సమయంలో రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, వాహనాలు, బ్యాంకుఖాతాల నెంబర్లు, టీవీ, ఏసీ వంటి ఇరవై అంశాలు వివరాలను నమోదు చేయాల్సిఉండగా కొన్ని అంశాల ను విస్మరిస్తున్నారు. మిగిలిన అంశాలు నమోదు చేసేందుకు మరో పర్యాయం ఎన్యూమరేటర్లు వెళ్లాల్సి వస్తుంది. దీనివలన సర్వేలో జాప్యం జరుగుతుంది. ఒక కుటుంబంలో ఐదుగురు సభ్యులుంటే ముగ్గురు సభ్యుల వివరాలు నమోదు చేసి మిగిలినవి విడిచిపెడుతున్నారు.

పర్యవేక్షణ కొరవడింది.


ఎన్యూమరేటర్లను నిత్యం పర్యవేక్షించి వారిచేత సమర్థంగా సర్వే చేయించాల్సిన సూపర్‌వైజర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలస సర్వేలో వెనుకబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈనేపథ్యంలో ఉన్నతాధికారులు సూపర్‌వైజర్ల పనితీరు వేగవంతంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు అంటున్నారు.రాజధాని పరిధిలో ఉన్న గుంటూరు వెనకబడింది.

రాజధాని పరిధిలో ఉన్న గుంటూరు నగరపాలకసంస్థ కూడా ప్రజాసాధికార సర్వేలో వెనుకబడిఉంది. 216 జనాభా లెక్కల ప్రకారం గుంటూరునగరంలో 8.69లక్షల జనాభా ఉండగా ఇప్పటివరకు కేవలం 6.22లక్షల మందిని మాత్రమే సర్వే చేశారు. అంటే కేవలం 72 శాతం సర్వే అయ్యింది. ఇంకా మరో 28శాతం సర్వే చేయాల్సిఉంది. దీనిపై నగరపాలకసంస్థ కమిషనర్ నాగలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వేలో వెనుకబడిన సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లను కూడా గతంలో సస్పెండ్ చేసిన దాఖలాలు ఉన్నాయి. అయినప్పటికీ తీరుమారలేదు. ప్రజాసాధికార సర్వేలో పురోగతి సాధించలేదు.

# ఏపీకి పోస్ మిషన్లు

- రెండు రోజుల్లో 10 వేలు, వచ్చే నెల్లో లక్షా 50 వేలు రాక
- సమస్యల రహితంగా నూతన సంవత్సరం
- టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** రాష్ట్రానికి పెద్దసంఖ్యలో రానున్న పోష్ మిషన్లతో డిమానిటైజేషన్ సహా అన్ని సవాళ్లను అధిగమించి నూతన సంవత్సరం సమస్యల రహితం కావాలని ఆకాక్షిస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. ముఖ్యమంత్రి తన నివాసం నుంచి కలెక్టర్లు, ఆర్థిక, ప్రణాళికాశాఖల అధికారులు, బ్యాంక ర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రెండు రోజుల్లో రాష్ట్రానికి 10 వేల పోస్ మిషన్లు రానున్నాయని, వచ్చే నెలలో లక్షా 50వేలు వస్తున్నాయని చెప్పారు. సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ రెండు రోజుల్లో రాష్ట్రానికి 10వేల పోస్ మిషన్లు రానున్నాయని, వచ్చే నెలలో లక్షా 50వేలు వస్తున్నాయని చెప్పారు. సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ రెండు రోజుల్లో పూర్తి చేయాలని, వచ్చే నెల నుండి పాత పద్ధతిలోనే పంపిణీ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పేద కుటుంబానికి పండుగ సరుకుల పంపిణీ వల్ల నగదు కొరత సమస్యను చాలావరకు అధిగమించే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్డు, ఫోను, కనీస నగదు దగ్గర వుంచుకోవడమే సమస్యకు పరిష్కారంగా పేర్కొన్నారు. ఆధార్‌తో బ్యాంకు ఖాతాను అను సంధానం చేస్తే ఆధార్ యాప్ ద్వారా బయోమెట్రిక్ విధానంతో ఎవరైనా సులభంగా నగదు లావాదేవీలు చేయ



వచ్చునన్నారు. చౌక డిపోలను బిజినెస్ ఫెసిలిటేటర్లుగా మార్చడంలో బ్యాంకర్లు చొరవ తీసుకోవాలన్నారు. ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ రంగనాథ్ మాట్లాడుతూ మొబైల్ లావాదేవీలు 13.82శాతం నుంచి 16.62 శాతంకు పెరిగినట్లు చెప్పారు. జన్ ధణ్ బ్యాంకు ఖాతాలను కొత్తగా ప్రారంభించాయని, అన్నింటినీ యాక్టివేట్ చేయనున్నట్లు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ఆర్బీఐ నుండి రాష్ట్రానికి ఎంత నగదు వచ్చింది, ఇంకెంత వస్తుందనేది ఆర్థిక, ప్రణాళిక శాఖల అధికారులు ఎప్పటికప్పుడు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**జన్మభూమి విజయవంతం చేయాలి**

జనవరి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రబాబు అధికారు లను కోరారు. ప్రజల ముందుకు మరో ఆరు రోజుల్లో అధికార యంత్రాంగం మొత్తం వెళ్ళనున్నవదున ఈలోగా కరెన్సీ ఇబ్బందులు తొలగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ, ఆర్థిక,ప్రణాళిక, పౌర సరఫరాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పింఛన్లు, కానుకలు, రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.అన్ని జిల్లాల్లో పెండింగ్ గ్రీవెన్స్‌లన్నీ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కరవు ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు, పశుగ్రాసం పంపిణీకి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డు కార్యక్రమం విజయవంతం చేయాలని, సంక్రాతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర సాయం ప్రారంభ మైనందున ఎట్టిపరిస్థితుల్లో 2018కల్లా పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. విశాఖపట్నం నమూనాగా అన్ని జిల్లాల్లో ఇళ్లపట్టాల దరఖాస్తు లను పరిష్కరించాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తాము ప్రజా సేవకులమన్న విషయాన్ని అనుక్షణం గుర్తెరిగి పనిచేయాలని వారికి ఉద్బోధించారు.


## 2018కి భారత్-బంగ్లా సరిహద్దు మూసివేత

**గువహటి :** భారత్-బంగ్లా సరిహద్దుకు సంబంధించి 200 కిలోమీటర్లకుపైగా భద్రతకు బీజేపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. వచ్చే ఏడాదిన్నరలో సరిహద్దును పూర్తిగా మూసివేస్తామన్నారు. ‘ఆ ప్రక్రియ కొనసాగుతోంది. వచ్చే ఏడాదిన్నరలోపు పూర్తవుతుందని భావిస్తున్నాం’ అని రాజ్‌నాథ్ బీజేపీ కార్యకర్తల నుద్దేశించి మాట్లాడారు. ‘బంగ్లాదేశ్‌తో మంచి స్నేహసంబంధాలు కలిగి ఉన్నాం. భవిష్యత్తులో కూడా అవి కొనసాగుతాయి, అన్నారు. హిందూ శరణార్థులకు పౌరసత్వం, అక్రమ వలసల అంశాలను ప్రస్తావించకుండా కేంద్రమంత్రి మాట్లాడుతూ అస్సాం ఒప్పందంలోని 6వ నిబంధన ప్రకారం ఆరాష్ట్రంలోని స్వదేశీ జనాభా ప్రయోజనాల పరిరక్షణకు బీజేపీ కట్టు బడి ఉందన్నారు. అవసరమైతే రాజ్యాంగ సవరణ చేస్తామని పేర్కొన్నారు. అవసరమైతే రాజ్యాంగ సవరణ చేస్తామని పేర్కొన్నారు. అస్సాంలో పౌరుల జాతీ యత నమోదు (ఎన్‌ఆర్‌సీ) ప్రక్రియ కొనసాగుతోందని , రాష్ట్ర ప్రభుత్వం దానిని త్వరలో పూర్తి చేస్తుందన్నారు. ఉగ్రవాదం విషయంలో రాజీపడేది లేదని పేర్కొంటూ, రాష్ట్రంలో హింస తగ్గిందన్నారు. ‘ ప్రజలు లేదా గ్రూపులకుగానీ ఏవైనా సమస్యలంటే వారితో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. హింసను మాత్రం సహించమన్నారు.

# త్వరలో గుంటూరు 150 ఏళ్ల ఉత్సవాలు

## నగరపాలకసంస్థ కమీషనర్ నాగలక్ష్మి

**రాజధాని ప్రతినిధి,- గుంటూరు :** వచ్చే ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్న గుంటూరు నగరం 150 ఏళ్ల ఉత్సవాలలో ప్రజలు భాగస్వాములు కావాలని గుంటూరు నగర పాలకసంస్థ కమిషనర్ నాగలక్ష్మి పిలుపుని చ్చారు.



అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ ఉత్సవాలలో పాల్గొనేం దుకు ప్రపంచంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు వస్తున్నందున గుంటూరునగరంపై కాఫీ టేబుల్‌బుక్‌ను రూపొందిస్తున్నామన్నారు. ఈసందర్భంగా కాఫీ టేబుల్‌బుక్‌ను రూపొందిస్తున్నామన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు, విద్యావేత్తలు, ప్రముఖులు తమ వద్ద ఉన్న చారిత్రాత్మకమైన ఫోటోలు, గుంటూరు ఏరియల్ వ్యూ ఫోటోలు,పట్టణ జీవనవిధానం ఫోటోలు నగరపాలకసంస్థకు అందజేయాలన్నారు.

ఈ సందర్భంగా రూపొందించిన ప్రత్యేక వెబ్‌సైట్ gunturat 150 years @ gmail. com కు పంపించాలన్నారు. పంపిన ఫోటోలను కేటగిరీలుగా విభజించి మొదటిబహుమతిగా రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు తృతీయ బహుమతి రూ.2వేలు అందిస్తామన్నారు. అలాగే కమిషనర్ చాంబర్‌నందే ఏర్పాటు చేసిన బాక్స్‌లో కూడా ఫోటోలను వేయవచ్చునన్నారు. ఫోటోలను జనవరి 15వతేదీలోపు పంపాలన్నారు.

## పున్నమి ఘాట్‌లో న్యూ ఇయర్ వేడుకలు

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టరు బాబు.ఎ**



**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పున్నమి ఘాట్ వద్ద ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారని కలెక్టరు బాబు.ఎ తెలిపారు. కలెక్టరు బాబు ఏ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఏ.కే.ఫరీద తదితరులు పున్నమిఘాట్ ప్రాంతాన్ని పరిశీలించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఈ నెల 31వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారని, దీనికి అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కోరారు. ఈ పర్యటనంలో టూరిజమ్ శాఖ టూరిజమ్ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు మల్లికార్జునరావు, అర్బన తహసీల్దార్ శివరావు పాల్గొన్నారు.

**కలెక్టరు బాబుకు అవార్డు ప్రదానం**

నగదు రహిత డిజిటల్ లావా దేవీలు నిర్వహిస్తూ దేశంలోనే కృష్ణాజిల్లాను మొదటి స్థానంలో నిలిపి, ఇతర ఆదర్శంగా వున్న కలెక్టరు బాబును ప్రధాని నరేంద్రమోడీ సన్మానించనున్నారు. ఢిల్లీలోని టలకటోర స్టేడియంలో నిర్వహించే కార్యక్రమంలో కలెక్టరును మోడీ సన్మానించనున్నారు. నగదు రహిత చెల్లింపుల్లో డిజిటల్ ఎకానమీ దిశగా జిల్లాను నూతన సాంకేతిక దిశగా, సరికొత్త ఒరవడి సృష్టిస్తున్న కలెక్టరు బాబు కృషికి నిదర్శనంగా అవార్డును ప్రదానం చేస్తారు.

## జనవరి నుంచి జీజీహెచ్‌లో శస్త్రచికిత్సలు

**రాజధానిప్రతినిధి -గుంటూరు :** జీజీహెచ్ చిన్నపిల్లలకు గుండె సంబంధిత సమస్యలకు జనవరి నుంచి శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు వైద్యశాల సూపర్‌డెంట్ డి.ఎస్.రాజునాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వైద్యశాలలో సహృదయ ట్రస్టు పిపిపి పద్ధతిలో 300 మందికి గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. డిసెంబర్ 31న స్పీకర్ కోడెల శివప్రసాద్, ఆరోగ్యశాఖమంత్రి శ్రీనివాసరావు, డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే ప్రారంభిస్తారన్నారు.

## చిల్లర వర్తకులకు ఐసీఊసీఐ‘ఈజీపే’

**న్యూఢిల్లీ :** ప్రముఖ ప్రైవేటు రంగ ఐసీఐసీఐ బ్యాంకు చిల్లర వర్తకుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. నగదు రహిత సేవలకు కేంద్ర ప్రభుత్వం విస్తృత ప్రాధాన్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంకు ‘ఈజీపే’ పేరుతో మొబైల్ అప్లికేషన్ తీసుకొచ్చింది. ముఖ్యంగా చిల్లరవర్తకులు ఈ యాప్ ద్వారా తమ వినియోగదారుల నుంచి డిజిటల్ ప్లాట్‌ఫాం వేదికగా లావాదేవీలు చేయవచ్చు.యూపీఏ, ఏదైనా క్రెడిట్ / డెబిట్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ‘పాకెట్స్’తో ఈ యాప్ ద్వారా చెల్లింపులు చేయవచ్చనొ బ్యాంకు ఓ ప్రకటనలో తెలిపింది. ఐసీఐసీఐ బ్యాంకు ఎండీ, సీఈవో చందాకొచ్చర్ మాట్లాడుతూ... ‘డిజిటల్ ఇండియా స్వప్నాన్ని సాకారం చేసేందుకు ‘ఈజీపే’ ప్రేరణనిస్తుంది. దేశవ్యాప్తంగా నగదు చెల్లింపుల పాత బాటలో నడుస్తున్న లక్షలాది వర్తకులకు ఈ మొబైల్ అప్లికేషన్ సరికొత్త మార్గాన్ని చూపగలదని నమ్ముతున్నా ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎంత మొత్తం లోనైనా వర్తకులు డిజిటల్ రూపంలో చెల్లింపులు చేయవచ్చు.





## చరిత్ర వక్రీకరణ సరికాదు

**రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ విజ్ఞప్తి**

**తిరువనంతపురం :** దేశభక్తి పేరుతో చరిత్రను వక్రీకరించడం మంచిది కాదని రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చెప్పారు. అదే సమయంలో ఏ వాదననైనా సమర్థించుకోవడానికి వాస్తవాలతో రాజీపడటం సరికాదని హితవుపలికారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ 77వ మహాసభలను రాష్ట్రపతి ప్రారంభించారు. చరిత్రకు సంబంధించి తమ ధోరణులు సాధ్యమైనంత మేరకు వాస్తవికతను ప్రదర్శించేలా ఉండాని చరిత్రకారులకు ప్రణబ్ ముఖర్జీ విజ్ఞప్తి చేశారు. కారణం, ఆధునికత మార్గదర్శకంగా ఉంచాలని తెలిపారు. ఎవరి దేశాన్ని వారు ప్రేమించడం సర్వసాధారణమేనని, ఎవరు కనుగొన్నా గతాన్ని అభిమానించడం, ఆరాధించడం ఉత్తమ లక్షణమని రాష్ట్రపతి చెప్పారు. అయితే, దేశభక్తి విషయంలో మరింత జాగరూకత అవసరమన్నారు. చరిత్రను వక్రీకరించడం ద్వారా దేశభక్తిని ప్రదర్శించాలనుకోవడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని చెప్పారు. ఏ సమాజమూ సక్రమంగా ఉండదు. అదేవిధంగా చరిత్రను కూడా ఓ మార్గదర్శకంగా తీసుకోవాలి. అందులో తప్పులేమిటీ? ఒప్పులేమిటీ అనే విషయంలో మేతుబద్ధతను ప్రదర్శించాలి. నాటి చరిత్రకూ, ఇప్పటి వాస్తవికతకు మధ్య వైరుధ్యాలు, లోపాలు, బలహీనతలు ఏమిటనే విషయం పై సరైన అవగామన పెంచుకోవాలని ప్రణబ్ సూచించారు. మనకు అద్భుతమైన చరిత్రకారులున్నారని, ఎంతో చరిత్రను మనముందుచారని, ముందుగా చరిత్రను అధ్యయనం చేయడం సమంజసమని పేర్కొన్నారు. నిష్పాక్షిక దృష్టితో చరిత్రకు సంబంధించి ఇప్పుడు దేశంలో దురదృష్టకర ధోరణి ఏర్పడిందని విజయన్, ప్రతిపక్షనేత రమేష్ చెన్నితాల మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఇండియన్ హిస్టరీ కార్యకలాపాలకు సంబంధించిన మొదటి కాపీని రాష్ట్రపతి ఆవిష్కరించి విజయన్‌కు అందజేశారు. అనేకమంది చరిత్రకారులు మహాసభలో పాల్గొన్నారు. అనేక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ మహాసభలను లెఫ్ట్‌ఫ్రంట్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది.

## ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఆచార్య

**న్యూఢిల్లీ :** ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్‌గా విరల్‌ఆచార్యను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆయన న్యూయర్క్ యూనివర్సిటీలో ఆర్థిక విభాగం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆచార్య తాను పేదల రఘురాంరాజన్‌ను అని చెప్పుకుంటుంటారు. 42 ఏళ్ల వయస్కుడైన ఆచార్య ఈ పదవిలో మూడు సంవత్సరాలు ఉంటారు. కేంద్ర మంత్రివర్గాల నియామకాల కమిటీ ఆచార్య నియామకాన్ని ఆమోదించింది. 50 రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్లు రద్దు చేసి దేశ ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లో నెట్టిన సమయంలోనే ఆచార్య డిప్యూటీ గవర్నర్ పదవిని చేపడుతున్నారు. బ్యాంకులలో డిపాజిట్లు చేయడానికి, కరెన్సీ తీసుకోవడానికి సంబంధించి రిజర్వ్ బ్యాంకు పదే పదే నియమ నిబంధనలను మార్చడంపై తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. రిజర్వ్ బ్యాంకు గవర్నర్‌గా నియమితులైన ఉర్జిత్ పటేల్ ఖాళీ చేసిన పోస్టులో ఆచార్య చేరుతారు. ఉర్జిత్ పటేల్ సెప్టెంబరు 4వ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆచార్య కాకుండా మరో ముగ్గురు డిప్యూటీ గవర్నర్‌లు కూడా ఉన్నారు. వారు ఎస్ఎస్ ముంద్ర, ఎన్ఎస్ విశ్వనాథన్, ఆర్ గాంధీ, ఆచార్య రఘురాంరాజన్‌తో కలిసి ఆర్థిక రంగం, రాజ్య రుణం, ప్రభుత్వ దృష్టి మాంద్యం అన్న అంశాలపై పత్రాలను రూపొందించారు. అలాగే సంస్థల ఆంతరంగిక పరిపాలన, ప్రభుత్వం దృష్టి మాంద్యం, రుణ పరపతి అంశాలు ఈ పత్రాలలో ఉన్నాయి. ఆచార్య తరచుగా రఘురాంరాజన్ రచనలను ప్రశంసించేశారు. తనకు గొప్ప స్ఫూర్తి సెంట్రల్ బ్యాంకులకు స్వయం ప్రతిపత్తి ఉండాలని కోరుతున్నారు. అయితే బ్యాంకులు ప్రజాస్వామిక జవాబుదారీతనం కలిగి ఉండాలని, రాజకీయ జోక్యం లేకుండా పనిచేయాలని ఆయన కోరేవారు. 1995లో ఆయన ముంబై ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ టెక్నాలజీలో బ్యాచిలర్ డిగ్రీ చేశారు. అనంతరం న్యూయర్క్ యూనివర్సిటీ స్టెర్న్ స్కూలు నుంచి పీహెచ్‌డీ 2001లో పొందారు. 2001-08 వరకు లండన్ బిజినెస్ స్కూలులో పనిచేశారు. బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండ్‌లో సాధారణ పరిశోధక ఫెలోషిప్‌ను చేశారు. సెబీ అంతర్జాతీయ సలహాబోర్డు సభ్యుడిగా ఉన్నారు.

## కేక పెట్టిస్తున్న 'రత్తాలు రత్తాలు'



సంక్రాంతి కానుకగా త్వరలో విడుదల కానున్న మెగాస్టార్ చిరంజీవి 150వ సినిమా ఖైదీ నంబర్ 150, ప్రమోషన్ లో స్పీడు పెంచుతున్నారు. దీనిలో భాగంగా జనవరి 4న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో భారీ ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మూడు పాటలతో అభిమానులను అలరించిన ఖైదీ.., ఇప్పుడు మెగా అభిమానులకు కిక్ ఇచ్చాడు. మాస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ లాంటి మెగాస్టార్ మాస్ పాటలో ఆడిపాడి దశాబ్దం పూర్తయినా, సత్తా తగ్గలేదని నిరూపించారు చిరంజీవి. దేవీ శ్రీ ప్రసాద్ సంగీత సారథ్యంలో రత్తాలు... రత్తాలు అంటూ ఉర్రూతలూగించే మాస్ బీట్స్‌కు ఇరగదీసే స్టెప్స్‌తో అలరించారు. చిరు కెరీర్‌లో బిగెస్ట్ హిట్‌గా నిలిచిన పాటలకు కొరియోగ్రఫీ చేసిన లారెన్స్ మాస్టర్ ఈ మాస్ సాంగ్‌కు కొరియోగ్రఫీ అందించాడు. చిరు పక్కన అందాల భామ లక్ష్మీ రాయ్ ఆడిపాడింది. మేకింగ్ బిట్‌తో రత్తాలు పాటను రిలీజ్ చేశారు. ఈ పాటతో కలిపి ఇప్పటికే నాలుగు పాటలు రిలీజ్ కాగా.. ఈరోజు రాత్రి పూర్తి ఆల్బమ్‌ను ఆన్‌లైన్ లోకి రిలీజ్ చేస్తున్నారు.

# డిజిటల్ యుద్ధం షూరూ...



**రాజధాని ప్రతినిధి, కాకినాడ :** కంప్యూటర్లలో డేటా తస్కరణ కారణంగా వివిధ వ్యాపార సంస్థలకు చెందిన డబ్బు 68 మిలియన్లు విదేశీయుల చేతుల్లోకి వెళ్లిపోయింది. లక్షల క్రెడిట్ కార్డుల సమాచారం తస్కరిబడింది.కోట్ల రూపాయిలు విదేవీయుల వశమైంది. ఇందతా సైబర్ నేరగాళ్ల పని... ఇదంతా చేసింది ఇక్కడి వారు కాదు విదేశాల్లో ఉన్న సైబర్ నేరగాళ్లు.. ప్రపంచంలో మొదటి ఐదు దేశాల్లో ఉన్న భారత్‌కు సైబర్ నేరగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉందని సైబర్ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రపంచ దేశాలు రానున్నది డిజిటల్ యుద్ధమేనని హెచ్చరిస్తున్న నేపథ్యలో ఇప్పటికిప్పుడు నగదు రహితాన్ని అత్యవసరం చేయడం ఎంతవరకు సబబు అనే ప్రశ్న తలెత్తుతోంది. వందల కోట్లలో ఆర్థిక నష్టం సైబర్ నేరగాళ్లతో పొంచి ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అమల్లో ఉన్న 2008 సైబర్ చట్టం ఎంతవరకు సైబర్ నేరగాళ్లును కట్టడి చేయగలదు? అంతర్జాతీయ నేరగాళ్లను పట్టుకోవడంలో ఉన్న చట్టం ఎంత సమర్థనీయంగా పనిచేస్తుంది? దేశ ప్రజల సొమ్ము నేరగాళ్ల వశమైతే తిరిగి పొందగలమా లేదా అన్న భయాందోళన వ్యక్తమవుతోంది? మరోవైపు నగదు రహితం కంపల్సరీ కావడంతో ఇబ్బడి ముబ్బడిగా వస్తున్న ఈ వ్యాలెట్లు, మొబైల్ లావాదేవీల్లో భద్రత ఏ మేరకు ఉందీ అన్నది. ప్రశ్నార్థకమేనని అంతర్జాతీయ సైబర్‌నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశంలో నగదు రహిత లావాదేవీల విషయంలో డేంజర్ బెల్స్ మోగుతున్నాయని సైబర్ క్రైం రీసెర్చ్ సంస్థలు హెచ్చరిస్తున్నాయి.

గత అక్టోబర్‌లో 30 లక్షల క్రెడిట్ కార్డుల సమాచారం తస్కరణకు గురైంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు ఎస్ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ తదితర బ్యాంకులకు చెందిన డిజిటల్ కరెన్సీ సమాచారం తస్కరణకు గురైంది. వెంటనే లక్షా యాభైవేల క్రెడిట్ కార్డులకు సంబంధించిన ఖాతాదారులను హెచ్చరించిన ఉస్బీఐ వెంటనే వారి కార్డుల సమాచారాన్ని మార్చేసింది. మరోవైపు అన్ని బ్యాంకులూ కార్డుల సమాచారం విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఖాతాదారులను హెచ్చరించాయి. ఇదంతా రాంసమ్ వేర్ అనే కంప్యూటర్ మాల్‌వేర్ కారణంగా జరిగిందని తేలింది. ఇదే ఇప్పుడు డిజిటల్ వార్‌కు కారణమవుతుందని సైబర్ నేరాలపై పరిశోధన జరిపిన సంస్థలు వెల్లడిస్తున్నాయి. 200 దేశాల్లో ఆర్థిక నేరాలు... ముఖ్యంగా సైబర్ నేరాలపై పరిశోధన జరిపిన మాస్కోకు చెందిన కిస్పర్స్కీ ల్యాబ్ హ్యాకర్ల కారణంగా డిజిటల్ వార్ జరగబోతున్నదని, భయాందోళన పరిస్థితుల్లో ఆయా దేశాలున్నాయని తెలిపింది. ఆ సమస్యను పెద్ద దేశాలైన ఐదు దేశాలు అత్యధికంగా ఎదుర్కొంటుంటే ఐదో స్థానంలో భారత్ ఉందని తెలిపింది. మరో రీసెర్చ్ సంస్థ అమెరికాకు చెందిన ట్రెండ్ మైక్రో ఇంకార్పొరేటెడ్ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం 180 దేశాల్లో రాంసంవేర్ బాధితులుగా ఉన్నారని తెలిపింది. డేటా తస్కరణ కారణంగా గడిచిన 12 నెలల్లో భారత్‌లో 68 మిలియన్ల డబ్బు సైబర్ నేరగాళ్ల వశమైనట్టు తెలిపింది. మరో సంస్థ ఈఎంసీ వెల్లడించిన వివరాల ప్రకారం 46 శాతం సంస్థ సైబర్ సెక్యూరిటీ లేదని పేర్కొంది. ఎలాంటి ప్లానింగ్ లేకుండానే ఆన్‌లైన్ లావాదేవీలతోపాటు ఆన్‌లైన్ కార్యకలాపాలు నిర్యహిస్తున్నారన్నారు. దీన్నే సైబర్ నేరగాళ్ల అందిపుచ్చుకుంటున్నారని రిపోర్టులు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా అసోచామ్ రీసెర్చ్ 2017 కల్లా 65 శాతం సైబర్ నేరాలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది.

**పాస్ వర్డ్ మార్చకండి...**

2005-06లో వెలుగుచూపిన ఈ రామ్‌సమ్ మాల్ వేర్ కారణంగా 180 దేశాలు ఇబ్బందులుపడ్డాయి.రష్యాలో ప్రారంభమైన ఈ మాల్ వేర్ మొదట్లో మీ పాస్‌వర్డ్‌ను సులువుగా మార్చుకోవచ్చంటూ మెసేజ్ వస్తుంది..దాన్ని క్లిక్ చేస్తే సిస్టమ్ మొత్తం హ్యాకర్ల చేతుల్లోకి వెళ్లిపోతుంది. ఆ తరువాత సిస్టమ్ హ్యాకర్లు లాకప్ చేస్తారు. ఈ విధంగా కొన్ని లక్షల మంది వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించారు. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఆర్థిక లావాదేవీల విషయంలో రాంసమ్‌వేర్ సుపయోగించుకుని హ్యాకర్లు వ్యక్తిగత డేటాను తస్కరించారు. ఇప్పటివరకు దేశంలో రాంసమ్ వేర్ బాధితులు లక్షల్లో ఉన్నారు. కర్ణాటకలో బాధితులు 36 శాతం ఉంటే 16 శాతం తమిళనాడులో ఉన్నారు. తెలంగాణలో 10.5 శాతం అస్సాం, ఢిల్లీ అన్ని దేశాల వారు రాంసమ్ బాధితులే.

రాంసమ్‌వేర్ సుపయోగించుకుంటున్న హ్యాకర్లు. అమెరికా ఎన్నికల్లో హిల్లరీ క్లింటర్ ఓడిపోవడానికి రష్యా హ్యాకర్లే కారణమనే ఆరోపణలు వచ్చాయి. అప్పుడు కూడా రాంసమ్‌వేర్ ద్వారానే ఎన్నికలపై ప్రభావం చూపించగలిగారన్న వాదనా లేకపోలేదు. ఇందతా డిజిటల్ యుద్ధంలో భాగమేనని ఐటీ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఎస్సై అభ్యర్థులకు 29 నుంచి దేహదారుఢ్య పరీక్షలు

- అర్హులు 15,107 మంది - 967 మంది మహిళలు
- జనవరి 2తేదీ మహిళా అభ్యర్థులకే
- ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్సులు తప్పనిసరి ఇన్‌ఛార్జీ డీఐజీ రామకృష్ణ

**రాజధాని ప్రతినిధి గుంటూరు :** గతనెలలో గుంటూరు తిరుపతిలో జరిగిన ఎస్సై వ్రాత పరీక్షలలో ఉత్తీర్ణులైన 15,107 మంది అభ్యర్థులకు ఈ నెల 29 నుండి 2017 జనవరి 12 వరకు దేహదారుఢ్య పరీక్షలు గుంటూరు పోలీసు పెరేడ్ మైదానంలో జరుగునున్నట్లు దక్షిణ కోస్తా మండలం గుంటూరు రేంజి ఐజీ స్థానంలో ఇంఛార్జిగా ఉన్న ఏలూరు రేంజి డీఐజీ పీవీఎస్ రామకృష్ణ తెలిపారు. తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. స్టేట్ లెవల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎస్ఎల్‌పీఆర్‌బీ) ఆధ్వర్యంలో ఎస్సై పోస్టుల భర్తీకి జరిగిన ప్రాథమిక వ్రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు పీఎంటి (ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్), సీఈటీ (ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టు)లను ఈ నెల 29 నుండి వచ్చే ఏడాది జనవరి 12వరకు జరుపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ఐజి కార్యాలయంలో సంబంధిత అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం పోలీసు పెరేడ్ మైదానంలో ఈవెంట్లు జరిగే ప్రదేశాలను ఆయన స్వయంగా సందర్శించారు. గుంటూరు రూరల్ జిల్లా అదనపు ఎస్పీ జి. రామాంజనేయులు, తదితర అధికారులకు, సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. గుంటూరు, తిరుపతిలలో జరిగిన ప్రాథమిక పరీక్షలో 15,107 మంది అర్హత సాధించారని, వారు వయసు నిర్ధారణ కొరకు ఎస్ఎస్‌సి ఒరిజినల్ సర్టిఫికెట్లు, తత్సమాన పరీక్షల మార్కుల మెమోలు, స్థానికత నిరూపణ కొరకు నాల్గవ తరగతి నుండి 10వ తరగతి వరకు, లేక 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు కనీసం వరుసగా నాలుగు సంవత్సరాలు నివసించినట్లు తహశీల్దారు నుండి సర్టిఫికెట్లు తేవలసి ఉంటుందని ఆయన వివరించారు. వయసు సడలింపు కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు శాశ్వత కులధృవీకరణ పత్రం లేక తాజా కుల దృవీకరణ పత్రం, 2016 జూన్ 1 తరువాత తీసుకున్న క్రీమీ లేయర్ లేక నాన్ క్రీమీ లేయర్ పత్రాలను తీసుకురావలసి ఉంటుందని తెలిపారు. ఎస్టీ అభ్యర్థులు కాంపిటెంటు అధికారితో జారీ చేయబడిన వయసు సడలింపు పత్రం , మాజీ సైనికోద్యోగులు డిస్‌ఛార్జి ఆర్డర్ డాక్యుమెంటు, ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్లు సంబంధిత అధికారితో జారీచేయబడిన పత్రం తేవాల్సిందిగా ఆయన తెలిపారు. పైన తెలిపిన ఒరిజినల్ పత్రాలతో పాటు ప్రతి అభ్యర్థి రెండు సెట్ల అన్ని పత్రాల నకలు కాపీలను అటెస్టు చేయించుకుని తప్పనిసరిగా తేవాల్సిందిగా సూచించారు. ప్రతి అభ్యర్థి ఆన్‌లైన్‌లో అప్లికేషన్లను పూర్తి చేపుకుని సదరు అప్లికేషను ఫారంలతో పీఎంటీ, పీఈటీ పరీక్షలకు హాజరవుతారని ఆమన తెలిపారు. అభ్యర్థులు ఎవరైనా అప్పీలు చేసుకోదలచినట్లయితే జనవరి 12న అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పించబడుతుందని ఆయన వివరించారు.

## ఎంఎస్ ఐఏఎస్ అకాడమీ ప్రారంభం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ అకాడమీ తన రజతోత్సవం సందర్భంగా ఐఏఎస్ అకాడమీ, మస్ట్ (ముస్లిమ్స్ యాజ్ అసెట్స్) ప్రోగ్రామ్‌లను ఆవిష్కరించింది. దేశవ్యాప్తంగా నర్సరీ నుంచి డిగ్రీ కాలేజ్ వరకు విలువల ఆధారిత విద్యను అందిస్తున్న ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ ప్రస్తుతం 18 ఇన్షియేటివ్‌ల కింద 11 నగరాల్లో 62 విద్యా సంస్థలను నిర్వహిస్తున్నట్లు అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ మహమ్మద్ లతీఫ్ ఖాన్ తెలిపారు. ఈ అకాడమీ ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పడనుంది. ఎంపిక ప్రక్రియ తక్షణమే ప్రారంభం కానుంది. ప్రస్తుతం 2016 విజేతలకు మొత్తం స్కాలర్ షిప్ రూ.5,00,000. రాష్ట్రంలో టాప్ ర్యాంక్ సాధించిన వారికి కారు బహుమతిగా ఇస్తారు. అవే గాకుండా అర్హులైన విద్యార్థులకు మరెన్నో గ్రాంట్లు, ప్రోత్సాహకాలు కూడా త్వరలోనే ప్రారంభించనున్నారు. విద్యార్థులు తమలోనే ప్రారంభించనున్నారు. విద్యార్థులు తమలోని శక్తిసామర్థ్యాలను గుర్తింలను అందించడంలో సహకరించేలా 'మస్ట్' అనే కీలక ప్రోగ్రామ్‌ను లతీఫ్ ఖాన్ ప్రకటించారు. తమ సంస్థలో విద్యాభ్యాసం చేసిన 700 మందికి పైగా విద్యార్థులు వైద్య వృత్తిలోనూ, 29 మంది ఐఐటీ,ఎన్ఐటిలలో చదివి ఇంజ నీర్లుగా, 89 మంది సిఏలుగాను సేవలందిస్తున్నారన్నారు.

## చలికాలంలో చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం..

ప్రస్తుతం శీతాకాలం సగం గడిచిపోయింది. చలికి ప్రజలు తల్లడిల్లుతున్నారు. ఇలాంటి వాతావరణంలో ఆరోగ్యపరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. చలికాలంలో చిరుధాన్యాలను, ఆకుకూరలను తీసుకోవడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్రత్యేకించి రాగులు, వరిగలు, మొక్కజొన్నలు, సజ్జలు, నువ్వులు శీతాకాలంలో ఆరోగ్యమైన ఆహారం. మొక్కజొన్నలో కాల్షియం ఉంటుంది. శీతాకాలంలో కండరాలు పట్టేయడం వంటి బాధల నివారణకు జొన్నలు బాగా సహకరిస్తాయి. శీతాకాలంలో శరీరానికి వేడి కావాలంటే రాగిజావ తాగడం ఉత్తమం. రాగిలో ప్రోటీన్లు, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, ఫాస్ఫరస్ ఉండటం వలన వేడిని కలిగిస్తాయి. చలికాలంలో దాహం ఎక్కువగా లేకపోయినా మంచినీరు తాగడం చాలా అవసరం. అదే విధంగా ఆకు కూరలు కూడా ఆరోగ్యానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్‌లను అందిస్తాయి. ముఖ్యంగా తోటకూర, గోంగూర, బచ్చలకూర, పాలకూరలాంటి ఆకుకూరలను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఆకు కూరల్లో కాల్షియం, ఇనుము ఉంటాయి. ఇవి ఎముకలకు పటుత్వాన్ని ఇస్తాయి. ముఖ్యంగా పాలకూరలో ఇనుము, కాల్షియం ఎక్కువగా ఉంటుంది. తోటకూరలో మాంసకృత్తులు ఎక్కువగా ఉంటాయి. గోంగూర, కరివేపాకును కూడా తీసుకోవడం మంచిది. శీతాకాలంలో గోరువెచ్చని నీటిని తీసుకోవడం ఎంతో అవసరం. ఫ్రిజ్‌లో నీరు, శీతల పానియాలను వాడరాదు. గోరువెచ్చని నీటిలో తేనె, నిమ్మరసం కలిపి తాగితే చలికాలంలో మలబద్ధకం పోయి ఆరోగ్యంగా ఉండవచ్చు. ఈకాంలో కొందరికి ఊపిరితిత్తుల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి వారు ప్రతినిత్యం రెండుమూడుసార్లు ఆవిసెగింజల కషాయం తాగితే దగ్గు, ఆయాసం, గొంతునొప్పిని పోగొట్టి ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఈ రోజుల్లో ఎక్కడ చేసినా బొప్పాయి పండు కనిపిస్తుంటుంది. బొప్పాయి పండును తినడం వలన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలను అరికడుతుంది. తాలింపులో ఎక్కువ జీలకర్ర వాడటం శ్రేయస్కరం. దీనివలన శరీరానికి తగిన నీరు లభించి, వేడితోపాటు తేమను కూడా అందిస్తుంది. ప్రకృతి వాతావరణాన్ని బట్టిలభించే ఆహార పదార్థాలను తినడం శరీరానికి ఆరోగ్యకరం. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని అందరూ గమనించాలి.

## త్వరలో ఏఎన్‌యూలో లలిత కళల కోర్సు

**వీసీ రాజేంద్రప్రసాద్**

**రాజధాని ప్రతినిధి-విజయవాడ (కల్చరల్) :** కళలు మానవాభివృద్ధికి సంకేతమని, త్వరలో నాగార్జున వర్శిటీలో లలితకళల కోర్సులు ప్రారంభిస్తున్నామని వీసీ ఎ. రాజేంద్రప్రసాద్ అన్నారు. అమరావతి విజువల్ ఆర్ట్ సొసైటీ-విజయవాడ ద్వీతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్రప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో స్థానిక కల్చరల్ సెంటరులో జాతీయ స్థాయి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసీ జ్యోతిప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కళలను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరముందన్నారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం సంచాలకుడు డి.విజయభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాంస్కృతిక పునర్జీవనం కొనసాగుతోందని, ఆ క్రమంలో బృహత్తర ప్రణాళికలు రచిస్తున్నామని వివరించారు. ఇలాంటి సమయంలో జాతీయస్థాయి ప్రదర్శనల నిర్వహణ సంతోషకరపరిణామమన్నారు.ఈ ప్రదర్శన ఏర్పాటు చేసిన నిర్వాహకులూ,చిత్రకారులనూ ఆయన అభినందించారు. కల్చరల్ సెంటర్ సీఈవోచ శివనాగిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రదర్శన అద్భుతంగా ఉందిని ప్రశంసించారు. ఆంధ్రాఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి గోళ్ల నారాయణరావు,నాగార్జున వర్శిటీ గెస్ట్ ప్రొఫెసర్ ఎస్ఏ రెహ్మాన్ సాహెబ్, కల్చరల్ సెంటర్ గౌరవ అతిథి శివనాగిరెడ్డి, అధ్యక్షులు కోట మృత్యుంజయరావు, కార్యదర్శి పి.శ్రీనివాసరావు, విజయవాడ డిస్ట్రిక్ట్ లయర్స్ క్లబ్ లయన్ మాల్పూరి ఉపేంద్ర, పి. అనిల్‌కుమార్ ప్రసంగించారు. రాష్ట్ర నలుమూలల నుంచి చిత్రకారులు, యూనివర్శిటీ చిత్రకారుల విభాగం అధ్యక్షులు, సుమారు 40 మంది తమ శిల్పాలు, పెయింటింగ్‌లను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు సుమారు 75 ఎంట్రీలు వచ్చాయని. వాటిలో ప్రదర్శనకు కేవలం 40 కళాఖండాలను ఎంపిక చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో జాతీయస్థాయి వర్కుషాపులు నిర్వహిస్తామని చెప్పారు.ఈ ప్రదర్శనలో మారిషస్ తెలుగు మహాసభ అధ్యక్షులు ఎస్.లచ్చయ్య, ప్రొఫెసర్, వి.రమేష్, శ్రీనివాసాచారి, సాజిద్‌బిన్ రవి, సుబ్బారావు, సంతోష్, కె.లాల్, అప్పారావు,వీరయ్య, గిరిధర్‌రెడ్డి, శ్రీనివాసరావు, బీఎం దాసు, సింహాచలం, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## కోడిపందాలు, జూదాలపై ఉక్కుపాదం

**హనుమాన్‌జంక్షన్ :** చట్టానికి వ్యతిరేకంగా గ్రామాలలో,పట్టణాలలో కోడిపందాలు, పేకాట, గుండాట తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్యహిస్తే కఠినచర్యలు తీసుకోనున్నట్లు హనుమాన్‌జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ తులసీధర్ హెచ్చరించారు మండల పరిధిలోని మడిచర్ల గ్రామంలో స్థానికులకు ఈవిషయాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తులసీధర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా సాదారణంగా నిర్వహించే కోడిపందాలు, జూదాలను ప్రభుత్వం నిషేదించిందని వివరించారు. సాంప్రదాయ ముసుగులో పై ఆటలు ఆడినా, ప్రోత్సహించినా, నిర్యహించినా కోళ్ళకు కత్తులు కట్టినాకూడా కేసులు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అందెల రవళిది...

- 6వేల మంది కళాకారులతో సామూహిక నాట్య ప్రదర్శన
- గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు



**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** అంతర్జాతీయ కూచిపూడి నాట్య సమేళ్మనంలో భాగంగా విజయవాడ మున్సిపల్ స్టేడియంలో రెండోరోజు నిర్వహించిన ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు అహుతులను మైమంపించాయి. ముఖ్యంగా డాక్టర్ యశోధా టాకూర్ జ్యోతి చింతలపూడి కళాకారులు ప్రదర్శించిన అష్టవిద నాయికాస్ అభినయ విన్యాసం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. వారు ప్రదర్శించిన హావభావాలు కళ్లు మాట్లాడతాయి, కళు నర్తిసాయని నిరూపించారు. ప్రియుడు కోసం ఎదురుచూసే సన్నివేశ అభినయం, ప్రియుడు సమాయానికి రాకపోతే సఖియా వినుమా... సఖుని రమ్మనవే అంటూ చేసిన హావభావాలు ప్రేక్షుకులను కట్టిపడేశాయి. ప్రియుని అనుమానించి, అవమానించిన తరువాత పశ్చాతాప పడుతూ నా కోపమే సన్నింతచేసేనా అంటూ చేసిన అభినయం నిశబ్ద వాతావరణంలో అహుతులు కళ్లప్పగించి చూస్తూ ఆసాంతం తిలకించి హర్షధ్వానాలతో కళాకారులను అభినందించారు. ప్రముఖ నృత్యకళాకారిణి మహాలక్ష్మి వీరిని దుశ్శాలువతో సన్మానించారు. డా. పసుమర్తి శేషుబాబు, శ్రీనివాసశర్మ, విఠల్‌లు ముగ్గురూ కల్సిఒకేసారి చేసిన నాట్యం, కుమారి సాయిదీపిక చేసిన నాట్యం ఆసాంతం ప్రేక్షకులను మైమరిపించాయి. పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ కళాకారులను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ నిర్యహిస్తున్న కూచిపూడి అంతర్జాతీయ నాట్య సమ్మేళనం ఒక మహా అధ్భుతమని పేర్కొంటూ కళకారులకు ఇదో గొప్ప వరమన్నారు. విజయవాడ చుట్టుప్రక్కల 50 కిలోమీటర్ల పరిధిలో ఎందరో కళాకారులు సినీరంగంతో పాటు అన్ని రంగాలలో ఉన్నారన్నారు. అమరావతి రాజధానిగా కళలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో పశువులను మేపుకునే వారు సైతం చెలియో.. చెల్లకో అంటూ పాడుతూ కళలను ఆస్వాదించేవారని గుర్తు చేశారు. అది కళలకు వున్న గొప్పదనంగా పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ నృత్య కళాకారులు రాజా అండ్ రాధారెడ్డి దంపతులు, కుమారి భావన చేసిన నృత్య ప్రదర్శనలు కళాభి మానులను రంజింపజేశాయి. ఆదిలాబాద్ జిల్లా మారుమూల గ్రామంలో పుట్టి స్వయంకృషితో పైకి ఎదిగిన రాజా అండ్ రాధారెడ్డిలు ఎన్నో సన్మానాలు, గౌరవాలు పొందారని యార్లగడ్డ వారిని కొనియాడారు. క్యూబా, అమెరికా వంటి అనేక దేశాల్లో వీరు ప్రదర్శనలు ఇచ్చారని, దేశ విదేశాల వారు ఈ కళాకారులను ముచ్చటపడి పిలుచుకుంటారన్నారు. కళలపై పెంచుకున్న మమకారంతో కూచిపూడి నాట్యంలో రాణించిన వీరు భారతదేశం అంటే ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పారని, వీరు నాట్యం చేస్తుంటే శివ, పార్వతులు నాట్యం చేస్తున్నట్లుగా ఉంటుందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సిలికాంధ్ర చైర్మన్ కూచిభట్ల అనంద్, సిలికాంధ్ర మాజీ ఆధ్యక్షులు కె.ధీనబాబు, ఎం.విజయసారధి, సిలికాంధ్ర సభ్యులు జ్యోతి చింతలపూడి, కూచిపూడి గురువు దీప్తి, ఫణిమాధవకుమారి తదితరులు పాల్గొన్నారు. నాట్య సమ్మేళనం ముగింపులో భాగంగా కూచిపూడి కళాకారులచే సామూహిక నాట్య ప్రదర్శన నిర్యహించనున్నారు. ఈ ప్రదర్శన గిన్నిస్ బుక్‌లో రికార్డు అయ్యే అవకాశాలుండడంతో ప్రభుత్వం దానికనుగుణమైన ఏర్పాట్లు చేసి సంబంధిత అధికారులను ఆహ్వానించింది.



గిన్నీస్ బుక్ రికార్డు నెలకొల్పిన ఆరువేల మంది కూచిపూడి నృత్య కళా ప్రదర్శన

## నోరూరించే కేకుల తయారీ

నూతన సంవత్సరంలో నోరూరించే కేకులు తయారు చేసి మీ బంధువులు, మిత్రులు, పొరిగింటివారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపండి...












కేకు తయారీకి కావల్సిన పదార్థాలు
మైదా లేదా గోధుమ
పిండి :100 గ్రాములు
పంచదార పొడి : 100 గ్రాములు
కోడిగుడ్లు : 3, వెన్న : 100 గ్రాములు
(ఇది డెయిరీ పార్లల్‌లో దొరుకుతుంది)
లేదా రిఫండ్ ఆయిల్
బేకింగ్ పౌడర్ 1/2 టీ స్పూను

మొదట ఒక స్టీలు పాత్రలో గుడ్లను పగులకొట్టి షుగర్ పౌడర్ వేసి రెండూ ఎగ్‌బీటర్(లేదంటే పప్పుగుత్తి ) తో బాగా కలియ తిప్పాలి. రెండూ బాగా కలిసిన తర్వాత ఆయిల్, జెల్ ,మైదా బేకింగ్ పౌడర్ ( తినే షోడా) వేసి బాగా తిప్పాలి. కొంచెం పాలు కూడా పోయవచ్చు. దానిలో జీడిపప్పు, కిస్ మిస్ వేసుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని ఓవెన్‌లో 180 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద 15 నిమిషాలపాటు ఉంచి తియ్యాలి. ఓవెన్ లేని వారు ఒక పెనంపై ఇసుక పోసి బాగా వేడి అయిన తర్వాత దానిపై మనకు ఇష్టమైన పాత్రలు, లేదా కప్పుల్లో సగం వరకు పిండి పోసి మూతలు పెట్టి పావుగంట తర్వాత ఉడికిన వాసన వస్తే తీసి వేయాలి.. లేదంటే పెనం పైన పోసిన ఇసుక వేడైన తర్వాత కుక్కర్‌లో విజిల్ లేకుండా 25 నిముషాలు ఉంచి తీయాలి.

### క్రీమ్ తయారీకి కావల్సిన పదార్థాలు

బట్టర్ : 100 గ్రాములు
ఐసింగ్ షుగర్ : 200 గ్రాములు
రంగు : చిటెకెడు

తయారీ విధానం : వెన్న, ఐసింగ్ షుగర్, చిటెకెడు ఇష్టమైన రంగు ( ఇవన్నీ కేకు తయారు చేసే షాపుల్లో దొరుకుతాయి) బాగా కలియబెట్టాలి. అవసరమనుకుంటే రెండు లేదా మూడు చుక్కలు నిమ్మరసం కూడా కలపండి.

### ప్లమ్ కేకు తయారీ


మైదా లేదా గోధుమ పిండి 100 గ్రాములు
పంచదార పొడి : 100 గ్రాములు
కోడి గుడ్లు : 2,
పాలు 1/2 కప్పు
వెనీల ఎసెన్స్ :1 టీ స్పూను (కావాలను కుంటే)
ఆల్మండ్ ఎసెన్స్ : 1 టీస్పూను
జీడిపప్పు, బాదం, కిస్‌మిస్, టూటీ ఫ్రూటీ
దాల్చిన చెక్క పౌడర్ : చిటికెడు
జాజికాయ పౌడర్ : 1/2 చిటికెడు
నిమ్మతొక్క (సన్నగా తరగాలి) + నిమ్మరసం కొంచెం
బేకింగ్ పౌడర్ : 1/2 టీస్పూను
బేకింగ్ సోడా 1/2 టీ స్పూను

ఒక పాత్రలో గుడ్లను పగులగొట్టి నురుగు వచ్చేవరకు కలియ బెట్టాలి. వేరే గిన్నెలో పంచదార పొడి, వెన్నలను బాగా కలియబెట్టాలి. వీటిని మొదటి పాత్రలోని మిశ్రమానికి కలపాలి. పైన పదార్థాలను ఒకదాని తర్వాత మరొకటి వేస్తూ కలియబెడుతూ ఉండాలి. దీనిని కూడా ఓవెన్‌లో 200 డిగ్రీల సెంటీ గ్రేడ్ వద్ద 25-30 నిముషాల వరకు ఉంచి తీయాలి లేదా పైన చెప్పిన రీతిలో వేడి ఇసుకపై పెట్టి వండాలి.

- జి. పుష్పాంజలి

# అంపశయ్యపై న్యాయవ్యవస్థ

## ప్రభుత్వంపై విరుచుకుపడ్డ సీజే



**న్యూఢిల్లీ :** దేశ న్యాయ వ్యవస్థకు, కేంద్రప్రభుత్వానికి మధ్య 2016లో ఘర్షణ వాతావరణం కొనసాగింది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ టీఎస్ ఠాకూర్ కోర్టుల్లో గుట్లకొద్దీ పేరుకుపోయిన కేసుల విషయంలో ఆవేదవ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల నియామకాల్లో జాప్యంతో ఈ పరిస్థితి తలెత్తిందని,దీంతో సామాన్యులకు న్యాయ వ్యవస్థపై నమ్మకం పోతుందన్న ఆందోళనను వ్యక్తం చేశారు. ప్రధాని హాజరైన ఒకానొక కార్యక్రమంలో పాల్గొన్న భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) టీఎస్ ఠాకూర్ జడ్జిల పోస్టుల భర్తీ విషయంలో భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్నారు. న్యాయమూర్తుల నియామకంపై మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్ (ఎంఓపీ)ని కొలిజియం ఖరారు చేయ లేదని కేంద్రం పేర్కొననటం జడ్జిల నియామకాల్లో జాప్యానికి కారణంగా చూపటం సబబు కాదని ఆయనన్నారు. కొలిజియం పనితీరులో స్పష్టతలేదన్న విమర్శలు ఊపందుకున్నాయి. అంతర్గతంగా నిరసనల సెగ రేగింది. కొలిజియంలో సభ్యులైన జస్టిస్ జె. చలమేశ్వర్ సీజేఐకి ఓ లేఖ రాశారు. కొలిజియం సమావేశాలలో పాల్గొనలేదు. జడ్జిలుగా నియమించే వారి పేర్ల ఖరారుపై ఆలోచనలను లిఖితపూర్వకంగా సమర్పించాలని కోరారు.

కొలిజియంలో స్పష్టతలేని పనితీరుపై పెద్దరభసే జరిగింది. అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో రాష్ట్రపతి పాలన నేపథ్యంలో మోడీ ప్రభుత్వం తలదించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ టెలివిజన్ ద్వారా ప్రకటించడంపై, తదుపరి పరిణామాలు, ప్రజలకు నోట్ల కష్టాల నుంచి ఏ విధంగా ఊరట కల్పించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారని క్రమంగా కేంద్రాన్ని ప్రశ్నిస్తూనే ఉంది. డిమనిటైజేషన్‌పై దాఖలైన పిర్యాదులను ఐదుగురు సభ్యలతో కూడిన ధర్మాసనాకిని బదిలీచేసింది. అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరా ఖండ్‌లలో రాష్ట్రపతి పాలన నేపథ్యంలో న్యాయవ్యవస్థ కేంద్రప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. 'లక్ష్మణరేఖ' ను దాటుతున్నారంటూ రెండు వర్గాలు ఆరోపించుకున్నాయి. గతేడాది నేషనల్ జ్యుడిషియల్ అపాయింట్‌మెంట్ కమిషన్ (ఎన్‌జేఏసీ) చట్టాన్ని రద్దుచేయటంతో కేంద్రం, న్యాయవ్యవస్థ మధ్య మొదలైన గొడవ ఈ ఏడాది గాలివానగా మారింది. అత్యున్నత న్యాయస్థానం జడ్జిల నియమకాల్లో జాప్యంపై కేంద్రాన్ని దుయ్యబట్టింది. ఉన్నత న్యాయస్థానాలలో నియామకాలకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందిదించేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ తుదిరూపం ఇవ్వటంలో సుప్రీంకోర్టు విఫలమైంది. న్యాయమంత్రిత్వ శాఖ ఈ ఏడాది 126 మంది న్యాయమూర్తులను నియమించింది. గడిచిన ఏడు సంవత్సరాలలో ఒక ఏడాది ఇంత పెద్ద సంఖ్యలో న్యాయమూర్తులను నియమించటం ఇదే మొదటిసారి. ఈ ఏడాది ఏప్రిల్ 24 వ తేదీన ముఖ్యమంత్రులు, ప్రధాన న్యాయమూర్తుల సమావేశం ప్రారంభం రోజున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో జస్టిస్ ఠాకూర్ కంటతడిపెట్టి అందరిని దిగ్రాంతికి గురిచేశారు.కుప్పలు తెప్పలుగా పెరిగిపోతున్న కేసులను విచారించేందుకు న్యాయమూర్తుల సంఖ్యను 21,000 నుండి 40,000కు పెంచటంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సీజేఐ తీవ్రంగా తప్పుపట్టారు.“ మొత్తం భారాన్ని మీరు న్యాయవ్యవస్థపై వేయలేరు ” అని తీవ్రస్థాయిలో అన్నారు. “ కదలికలు ఏమీ లేవు ” అని కంటతడిపెడుతూ తీవ్ర ఉద్రేకంతో ఠాకూర్ అన్నారు. 10 లక్షల మంది ప్రజలకు అప్పుడున్న పది మంది న్యాయమూర్తులను 50 కి పెంచాలని1987లో లా కమిషన్ చేసిన సిఫార్సులను ఆయన గుర్తుచేశారు. ఇది జరిగిన కొన్ని రోజుల తరువాత న్యాయమూర్తులు -జనాభా నిష్పత్తిపై లా కమిషన్ సిఫార్సులను జస్టిస్ ఠాకూర్ ఉటంకించారు. అప్పటి న్యాయశాఖ మంత్రి డీవీ సదానంద గౌడ శాస్త్రీయ గణాంకాల ఆధారంగా ఆ సిఫార్సులు చేయలేదని చెప్పారు. పేరుకుపోతున్న కేసులను తగ్గించేందుకు పదవీ విరమణ చేసిన హైకోర్టు న్యాయమూర్తుల సేవలను వినియోగించుకోవాలని, ఇందుకోసం రాజ్యాంగంలోని అసాధారణ నిబంధనను వినియోగించుకోవాలని ఆ సమావేశంలో నిర్ణయించారు. అయితే, కొద్ది రోజుల తరువాత న్యాయమంత్రిత్వ శాఖ సమావేశం మినిట్స్‌కు ఆమోదం తెలిపింది. పదవీవిరమణ చేసిన న్యాయమూర్తులకు వ్యతిరేకంగా ఉన్న ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఎటువంటి యంత్రాంగం లేదని పార్లమెంటరీ కమిటీకి తెలిపింది. తిరిగి నియామకానికి సంబంధించి ఇప్పటి వరకు ఆరు హైకోర్టులకు 18 మంది పదవీ విరమణ చేసిన న్యాయమూర్తు పేర్లు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్టు న్యామూర్తుల నియమకానికి సంబంధించి 43 మంది అభ్యర్థుల పేర్లను ప్రభుత్వం సుప్రీంకోర్టు కోలీజియంకు తిప్పిపంపటం కూడా ప్రభుత్వానికి, న్యాయ వ్యవస్థకి మధ్య మరో వివాదానికి కారణమైంది. మొత్తం 43 పేర్లలో 37 పేర్లను కొలీజియం పునరుద్ఘాటించింది. మూడు పేర్లను నిలిపివేసింది. మరో మూడు పేర్లను తన వద్దనే ఉంచుకుంది. పున:పరిశీలన కోసం కొలీజియంకు ప్రభుత్వం వెనుకకు పంపిన 43 పేర్లలో అన్ని పేర్లను పునరుద్ఘాలిస్తున్నామని నవంబరు 18 వతేదిన సుప్రీంకోర్టు ప్రభుత్వానికి తెలిసింది. కానీ, కొలిజియం 37 మంది పేర్లను మాత్రమే తిరగి ప్రభుత్వానికి పంపిందని న్యాయశాఖ సహాయ మంత్రి పీపీ చౌదరి లోక్‌సభకు ఇచ్చిన రాతపూర్వక సమాధానంలో తెలిపారు. న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి మార్గదర్శకాలు తయారు చేయడంపై ప్రభుత్వానికి, న్యాయవ్యవస్థ మధ్య పట్టువిడుపులు లేకుండా వివాదంజరుగుతోందని, సుప్రీంకోర్టు,24 హైకోర్టులకు భవిష్యత్‌లో న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి విధివిధానాలను ఈ మార్గదర్శకాలు రూపొందిస్తాయి. కాగా, సుప్రీంకోర్టు కొలిజియం మొదటి ముసాయుదాని త్రోసిపుచ్చింది. ఆగష్టులో పంపిన రెండో ముసాయుదా ఇంకా పెండింగ్‌లోనే ఉంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ జగదీష్ సింగ్ ఖేహర్ జనవరి4 వ తేదీన తీసుకుంటారని భావిస్తున్నారు. వివాదస్పద యూనిఫారం సివిల్ కోడ్ అంశాన్ని లా కమిషన్‌కి నివేదించాలన్నా ప్రభుత్వ నిర్ణయం కూడా వివాదానికి కారమైంది. దీనిని అమలుచేయగలమా అన్న విషయాన్ని లా కమిషన్ చూడటం కూడా వివాదానికి ఒక కారణం. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ జగదీష్ సింగ్ ఖేహర్ జనవరి4వ తేదీన తీసుకుంటారని భావిస్తున్నారు. వివాదస్పద యూనిఫారం సివిల్ కోడ్ అంశాన్ని లా కమిషన్‌కి నివేదించాలన్నా ప్రభుత్వ నిర్ణయం కూడా వివాదానికి కారమైంది. దీనిని అమలుచేయగలమా అన్న విషయాన్ని లా కమిషన్ చూడటం కూడా వివాదానికి ఒక కారణం. రానున్న రోజుల్లో ఇది ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాల్సిందే..

- ఖాన్

# వస్తు వ్యామోహంలో క్రిస్మస్ బందీ



## పోప్ ఫ్రాన్సిస్ ఆవేదన



**వాటికన్‌సీటి :** ప్రపంచం మొత్తం బహుమతులు, విందులు, వినోదాలు, స్వార్ధంతో కొట్టుమిట్టాడుతోందని , అత్యంత ఆకర్షణీయంగా కనిపించే వినిమయ వ్యామోహంలో క్రిస్మస్ బందీ అయిపోయిందని పోప్ ఫ్రాన్సిస్ ఆవేదన వ్యక్తం చేశారు. వస్తు వ్యామోహం పెరిగి దేవుడి పట్ల భక్తి తరువాత స్థానంలోకి చేరిందన్నారు. ఆకలిగొన్న ప్రజలను శరణార్థులను వివిధ దేశాల్లో యుద్ధాలకు బలవుతున్న బాధితుల అవసరాలను ప్రపంచం పట్టించుకోవడం లేదని, ప్రపంచవ్యాప్తంగా 120 కోట్ల రోమన్ కేథలిక్‌లను ఉద్దేశించి ఫ్రాన్సిస్ ప్రసంగించారు. 2013లో ఫ్రాన్సిస్ పోప్‌గా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవిని స్వీకరించిన తర్వాత నాలుగోసారీ క్రిస్మస్ వేడుకలు జరుగుతున్నాయి.



మానవాళి పట్ల కరుణతో మెలగవలసిన అవసరం ఉందన్నారు. క్రిస్మస్ వేడుకలను చిత్త శుద్ధితో నిర్వహించుకోవాలంటే అప్పుడే పుట్టిన శిశువు ఉన్నంత నిరాడబరంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. శిశువు పట్ల చూపే ప్రేమాభిమానాలను తోటి మానవుల పట్ల చూపించాలని ఆయన సూచించారు. సెయింట్ పీటర్స్ బెసిలికా వద్ద ఆయన మాట్లాడారు. పసిపిల్లల్లోనే దేవుడు ఉన్నారన్నారు. అనేక డజన్లమంది కార్డినల్సు, బిషప్‌లతోసహా, 10వేల మందికి పైగా ఈ వేడుకల్లో పాల్గొని పోప్ ప్రసంగంవిన్నారు. నమ్రత, నిరాడంబరత, నిగూఢత అనే అంశాలు క్రిస్మస్ సందేశంలో ఉన్నాయని ధనిక ప్రపంచానికి ఫ్రాన్సిస్ గుర్తు చేశారు. జీసస్‌ను కొంతమంది తిరస్కరిస్తారు. ఇతరులను అనేకమంది గౌరవిస్తారు. అంటే ఇక్కడ విభిన్నత ఉందని పోప్ అన్నారు. ఐహిక ప్రపంచం చేతిలో క్రిస్మస్ బందీ అయ్యిందని దాని నుంచి స్వేచ్ఛను పొందాలని పోప్ సూచించారు. క్రిస్మస్ సందర్భంగా ఇటలీలోనూ, వాటికన్ నగరంలోనూ గట్టి భద్రతా ఏర్పాట్లను చేశారు. బెర్లిన్ మార్కెట్ ట్రక్ దాడి తర్వాత భద్రతను మరింతగా మెరుగుపరిచారు.

### బెత్లెహేంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**బెత్లెహేం :** పాలస్థీనాలోనూ బెత్లెహంలో క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా సాగాయి. ఏసుపుట్టిన బెత్లెహంలో అర్ధరాత్రి మాస్ నిర్వహించటం ఆనవాయితీ. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనేందుకు ప్రజలు భారీ ఎత్తున చేరుకున్నారు. గతేడాది కన్నా ఈ ఏడాది ఎక్కువమంది వచ్చినట్టు అధికారులు తెలిపారు. చర్చి ఆఫ్ ది నేవిటీ దగ్గరి మంజర్ స్క్వేర్ వద్దకు పాలస్థీనీయులు, పర్యాటకులు తరలివచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ క్రిస్మస్ ట్రీ వద్ద సెల్ఫీలు తీసుకున్నారు. జెరుసలేంకు కొద్ది దూరంలో ఇజ్రాయేల్ ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ వద్ద స్కాట్ల కవాతు జరిగింది. జెండాలను ప్రదర్శిస్తూ... బాగ్‌పైప్‌ను వాయిస్తూ స్కాట్ల కవాతు చేయటం ప్రత్యేక ఆకర్షిణగా నిలిచింది. చర్చి, స్క్వేర్‌కు వెళ్లే అన్ని మారాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అంతటా నిఘా పెంచారు. అరబిక్ భాషలో క్రిస్మస్ కేరల్స్‌తో ఆ ప్రాంతా మర్మోగిపోయింది. 'ఇంటికి దూరంగా జరుపుకుంటున్న తొలి క్రిస్మస్ ఇది. బెత్లెహేంలో ఇలా పండుగ జరుపుకోవటం చాలా ఆనందంగా ఉంది' అని అమెరికాలోని విస్కోసిన్ రాష్ట్రానికి చెందిన వలేరియా (21) తెలిపారు. అమ్మన్‌కు చెందిన రంజీ అల్ దుర్జిమాట్లాడుతూ 'క్రిస్మస్ కోసం జిఫ్నాలోని బంధువుల ఇంటికొచ్చిన మేమంతా కవాతును చేసేందుకు ఇక్కడకు వచ్చాం. బెత్లెహేంకు రావటం ఇదే మొదటిసారి.. ఇక్కడ వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది' అని తన ఆనందాన్ని వ్యక్తంచేశారు. క్రీస్తు జన్మదిన ప్రార్థనల కోసం ముందుగానే 2,500 టికెట్లు జారీ అ య్యాయి. వచ్చేవారిలో పాలస్థీనియా అధికారులు, విదేశీ ప్రతినిధులు ఎక్కువగా ఉంటారు. పండుగ ఆపై సెలవు దినాలు కావటంతో బెత్లెహేం, జెరుసంలే, నజరెత్‌లు సందడిగా ఉన్నాయి. వేలాది మంది పర్యాటకులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. డిసెంబరులో సుమారు 1,20,000 మంది పర్యాటకులు వచ్చారని, వారిలో సగం మంది క్రైస్తవులేనని ఇజ్రాయిల్ పర్యాటక శాఖ వెల్లడించింది. బెత్లెహేంలోని అన్ని హోటళ్లు ఇప్పటికే బుక్ అయిపోయాయని, నూతన ఏడాదికి పర్యాటకుల సంఖ్య ఇంకా పెరుగుతుందని పాలస్థీనా అధికారులు పేర్కొన్నారు.

- బోస్